19వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
ఆదివారం 28 డిసెంబరు 2025 పేజీలు 8





# ఎంతటివారినైనా క్షమించేది లేదు: ఎమ్మెల్యే కందుల

**కలుజువ్వలపాడు కస్తూరిభాలో వెలుగు చూసిన అక్రమాలు**
**విద్యార్థుల పట్ల సిబ్బంది తీరుపై ఆగ్రహం**
**హుటాహుటిన పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**

తర్లుపాడు, మేజర్‌న్యూస్: కలుజువ్వలపాడు గ్రామం కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో వెలుగుచూసిన అక్రమాలు, విద్యార్థుల పట్ల సిబ్బంది అనుసరిస్తున్న తీరుపై మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించిన ఆయన శనివారం రాత్రి పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి హాస్టల్‌లో జరుగుతున్న విషయాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాము ఎదుర్కొంటున్న నరకాన్ని ఆయనకు వివరించారు. విద్యార్థులతో బలవంతంగా చపాతీలు చేయించడం, గదులు శుభ్రం చేయించడం వంటి పనులు చేయిస్తున్నట్టు ఫిర్యాదు చేశారు. నాణ్యత లేని ఆహారంతో పాటు, చిక్కీల్లో పరుగులు వస్తున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాలను తల్లిదండ్రులకు చెబితే పాఠశాల నుంచి పంపిస్తామని ప్రిన్సిపాల్, తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఎమ్మెల్యే ఎదుట విద్యార్థుల కన్నీరు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని, ధైర్యంగా వాస్తవాలు చెబితేనే భవిష్యత్తులో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడొచ్చని భరోసానిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటే సహించేది లేదని, పాఠశాల ప్రిన్సిపాల్, ఇతర సిబ్బందిపై సమగ్ర విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారు. అవకతవకలకు పాల్పడిన ఎంతటి వారినైనా క్షమించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

# జిల్లాకు సమృద్ధిగా సాగర్ జలాలు రావాలి

**- జలాల సరఫరా మెరుగుపడేలా చర్యలు చేపట్టాలి**
**- జలవనరుల శాఖ అధికారుల సమీక్షలో మంత్రి డాక్టర్ స్వామి**

టంగుటూరు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లాకు నాగార్జున సాగర్ జలాల సరఫరా మెరుగుపడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు. మండలంలోని తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో శనివారం సాగర్ జలాల మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. నాగార్జున సాగర్ నుండి విడుదలవుతున్న జలాలు జిల్లాకు తగిన స్థాయిలో రాకపోవడానికి గల కారణాలను మంత్రి అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. 57 టీఎంసీల సాగర్ జలాలు జిల్లాకు రావాల్సి ఉండగా ఇప్పటి వరకు 34 టీఎంసీల నీరు నీరు వచ్చిందని, మరో 23 టీఎంసీల నీరు అందితేసే టేల్యార్డ్ ప్రాంతాలైన సంతనూతలపాడు, ఒంగోలు, కొండపి నియోజకవర్గాలకు నీరు అందుతుందని తెలిపారు. అలాగే 85/3 మైలు పాయింట్ వద్ద నిరంతరం 2,700 క్యూసెక్కుల నీటిని నిల్వ చేసి విడుదల చేయాలని మంత్రికి సమస్యను తెలిపారు. దీనిపై నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడుతో మంత్రి స్వామి ఫోన్ ద్వారా మాట్లాడారు. జిల్లాకు సకాలంలో నీటిని విడుదల చేసేందుకు సహకరించాలని కోరారు. అలాగే పల్నాడు ఎస్ఈ వెంకటరత్నంతోనూ మంత్రి ఫోన్లో మాట్లాడి నీటిని విడుదల చేసేలా మంత్రి సూచనలు చేశారు.





## జిల్లా కలెక్టర్‌ను కలిసిన డాక్టర్ ఉగ్ర

పీసీపల్లి, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలోని ప్రజలకు సంబంధించిన కీలక సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, పరిపాలనా అంశాలపై కలెక్టర్‌తో ఆయన చర్చించారు. ప్రత్యేకంగా కనిగిరి నియోజకవర్గంతో పాటు ఒంగోలు పార్లమెంటు పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, రహదారులు, విద్య, ఆరోగ్య సదుపాయాల బలోపేతంపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా సమస్యలపై అధికార యంత్రాంగం మరింత వేగంగా స్పందించాలని సూచించారు. జిల్లా అభివృద్ధి విషయంలో ప్రభుత్వం, ప్రశాసన సమన్వయంతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేసే ప్రతి కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ తరఫున పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ జిల్లాలో అభివృద్ధి పనులు నిరాటంకంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.



## గరుడ సేవలో మాజీ మంత్రి శిద్ధా దంపతులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు శ్రీ ప్రసన్న చెన్నకేశవస్వామి వార్షిక కల్యాణోత్సవం సందర్భంగా శనివారం రాత్రి జరిగిన గరుడ సేవ ఉత్సవంలో మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు, సతీమణి లక్ష్మీపద్మావతి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. క్షేత్రంలో వేంచేసి ఉన్న ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహక అధికారి ఆర్.శివశంకర్, వేమా శ్రీహరి, ఆలయ అర్చకులు పరాంవుశం రామనాథాచార్యులు, శ్రీధర్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేద ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటం అందజేశారు.



## గ్రామాలాభివృద్ధికి కూటమి ప్రాధాన్యం: ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణ పనులకు ప్రభుత్వం ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద రూ.11 కోట్లను మంజూరు చేసింది. ఈ నిధులను గ్రామాభివృద్ధి, ప్రజలకు మౌలిక సదుపాయాలు మెరుగుపరచడానికి వినియోగించనున్నారు. దీనిలో భాగంగా శనివారం తోటవారిపాలెం, రామకృష్ణాపురం, మిగతా 6లో


5 లో...

## అభివృద్ధి పనులపై మేయర్ సమీక్ష

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## ఎంపిపి పాఠశాలలో శక్తి టీం అవగాహన

కారంచేడు, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు చీరాల డిఎస్పి మోయిన్ సూచనలతో కారంచేడు మండలం దగ్గుబాడు ఎంపీపీ పాఠశాల నందు శక్తి టీం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సెల్‌ఫోన్ వాడటం చూడటం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. రోడ్డు దాటేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై డెమో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. విద్యార్థులు లు సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్ పట్ల అపురాంతంగా ఉండాలని ఏదైనా సమస్య వస్తే వెంటనే 100 లేదా 112 సమాచారం అందించిన వెంటనే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో ఇంకొల్లు సీఐ రమణయ్య చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం హరిబాబు, కారంచేడు ఎస్సై ఖాదర్ భాష, కానిస్టేబుల్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌పై అవగాహన

పర్చూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూర్ సెంట్రల్ చీరాల అపోలో స్పెక్ట్రా హాస్పటల్ వారు సంయుక్తంగా. శనివారం మండలంలోని నాగులపాలెం శాతవాహన హై స్కూల్, పర్చూరు ఆక్స్ఫర్డ్ ఉన్నత పాఠశాల లో, చదువుతున్న 9 నుండి 14 సంవత్సరాల బాలికలకు గర్భశయ ముఖ ద్వారం వద్ద ఏర్పడి క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సదస్సులోచీరాల అపోలో స్పెక్ట్రా హాస్పటల్ డాక్టర్ డి .నిరుపమ ప్రముఖ గైనకాలజిస్ట్. సర్వ్ కల్ క్యాన్సర్ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల అనేక ప్రయోగాలు కలిగి ఉంటాయని విద్యార్థినులు వివరించారు అనంతరం రోటరీ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ మాట్లాడుతూ. బయట మార్కెట్లో ఈ వ్యాక్సిన్ ధర సుమారు 8 వేల రూపాయల వరకు ఉంటుందని రోటరీ వారు అదివారం రోటరి భవనంలో నిర్వహించే ఉచితవైద్యశిబిరంలో ఉచితంగా అందిస్తున్నట్లు రోటరిఅధ్యక్షుడు కృష్ణమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు. నాగు బైరు శ్రీనివాసరావు పాబోలు ఉదయ భాస్కర్. పాఠశాల సిబ్బంది విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



## బాల్యవివాహ రహిత గ్రామాలే లక్ష్యం: సూపర్వైజర్

పీ.సీ.పల్లి, మేజర్‌న్యూస్: మండలం లోని కందుల వారిపల్లి అంగన్వాడీ కేంద్రంలో వగ్గంపల్లి సెక్టార్ సమావేశం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి అధ్యక్షతన జరిగింది. బాల్యవివాహ ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామం లో అంగన్వాడీ కార్యకర్తలు తల్లిదం డ్రులతో ర్యాలీ నిర్వహించి బాల్యవి వాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. నూతనంగా ఇచ్చిన 5జీ స్మార్ట్ ఫోన్ల విని యోగం, సరుకులు వచ్చిన వెంటనే యాప్‌లో నమోదు టిహెచ్‌ఆర్ సమయానికి పంపిణీ ఉదయం 10 గంటలకే ప్రీ స్కూల్ హాజరు నమోదు సిలబస్ ప్రకారం పూర్వ ప్రాథమిక విద్య నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. నెలసరి నివేదికలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావే శంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి పట్టణంలో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పాడునున్నట్లు ఎ.ఈ డి.ఎ సచ్చన్ కుమార్ తెలిపారు. ఉద యం 9 గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు 11కెవి పుచ్చలమెట్ట ఫీడర్ లైన్ ప్రక్కకు మార్చుటకు, చెట్టు కొమ్మలు తొల గించుటకు, 11కేవీ లైన్ పరిధిలో ఉండే సీఐ ఆఫీసు ఏరి యా, శివాలయం రోడ్డు , మున్సిపల్ ఆఫీసు ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలి పవేయబ డునని తెలిపారు. దర్శి వినియోగదారులు సహకరించగలరని ఎఈ కోరారు.

# కూటమి ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి





నిజాంపట్నం , మేజర్‌న్యూస్: గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ నేత అనగాని శివప్రసాద్, రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కొలసాని రాము, జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య, జనసేన నాయకులు మత్తి భాస్కరరావు అన్నారు.మండల పరిధిలోని కూచినపూడి, గరువుపాలెం, కల్లిఫలం, అడవులదీవి గ్రామాలలో నూతన సీసీ రోడ్లు, జల్ జీవన్ మిషన్ పథకం కింద వాటర్ ట్యాంకులు, పైపు లైన్ల నిర్మాణాలకు వారు శంకుస్థాపనలు చేయడంతో పాటు పూర్తి అయిన పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు.మౌలిక వసతుల అభివృద్ధి ద్వారానే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని చెప్పారు.అభివృద్ధి పనుల్లో నాణ్యత ఉండాలని, నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కూచినపూడి సొసైటీ అధ్యక్షులు డీవీఆర్, నిజాంపట్నం సొసైటీ అధ్యక్షులు నరేష్ యాదవ్, టీడీపీ నాయకులు నల్లపాటి ఎల్లయ్య, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, కేసన ఎల్లరయ్య, బొర్రా సాంబశివరావు, బొప్పా లక్ష్మయ్య, శొంఠి శ్రీనివాసరావు, కూచిపూడి మోహన్ రావు, ఎంపీటీసీ రాజేష్ ఖన్నా, అధికారులు, టీడీపీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## పిల్లల ఎదుగుదలకు అంగన్వాడీలు దోహదం: అమృతవాణి



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: పిల్లల ఎదుగుదలకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని వేమూరు సెక్టార్ సూపర్వైజర్ అమృతవాణి అన్నారు. శనివారం వేమూరు 6వ అంగన్వాడీ కేంద్రం లో బాల్య ఆరంభ పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాన్ని సూపర్వైజర్ అమృతవాణి ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు నిర్వహించారు.ఈ సమావేశంలో సూపర్వైజర్ అమృతవాణి మాట్లాడుతూ తల్లిదండ్రులకు శారీరక అభివృద్ధి సామాజిక భావోద్వేగా సృజనాత్మకత మరియు నైతిక అభివృద్ధితో సహా అవగాహన కల్పించారన్నారు.పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించిన మెటీరియల్ అంతా అభివృద్ధిల వారీగా ప్రదర్శించి ఏ మెటీరియల్ ఏ అభివృద్ధికి ఉపయోగపడతాయో వివరించారు. అంగన్వాడీలు పిల్లలు పూర్తిచేసిన వర్క్ బుక్ లను తల్లిదండ్రులకు చూపించి కథలు ఆటలు పాటలు తల్లిదండ్రుల ముందు ప్రదర్శించారు. తల్లిదండ్రులకు పిల్లలకు కలిపి ఆటలు నిర్వహించారు.అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా ముస్తాబు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త అమల,తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

## గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలి: పంచాయితీ అధికారి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామాలన్నీ పరిశుభ్రంగా ఉండాలని ప్రతి గ్రామపంచాయతీ పరిశుభ్రంగా ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన వెలిగండ్ల మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రెడ్డిగారి గంగాధర్, డిప్యూటీ ఎంపీడీవో జనార్దన్ రాజు మరియు పంచాయతీ కార్యదర్శులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వామిత్వ, ఇంటి పన్ను వసూలు, క్లాప్ మిత్రాల రెమ్యూనరేషన్, గ్రామాల్లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు, 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రెడ్డి గారి గంగాధర్, డిప్యూటీ ఎంపీడీవో జనార్దన్ రాజు, పంచాయతీ కార్యదర్శులు బి.కొండయ్య, రెడ్డెం భాస్కర్ రెడ్డి, గిరిధర్, షేక్ రజియా, పద్మ, తిరుపతయ్య, వెంకటేశ్వర్లు, రాజశేఖర్ ఇతర అధికారులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ 'తరగతి గదిని మించి'పై గెస్ట్ లెక్చర్



వేటపాలెం, మేజర్‌న్యూస్ : చీరాలలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజిలో ఎ.ఐ.యం.యల్ విభాగం ఆధ్వర్యం లో "సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ తరగతి గదిని మించి" అనే అంశంపై గెస్ట్ లెక్చర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎ.ఐ.యం.యల్ విభాగం విద్యార్థుల కోసం ఏర్పాటు చేసినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయుక్త ప్రకటనలో తెలిపారు.ఈ గెస్ట్ లెక్చర్‌కు ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న కె. సాంబ ముఖ్య అతిథిగా హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. జగదీష్ బాబు తెలిపారు.ఈ సందర్భంగా కె. సాంబ మాట్లాడుతూ క్లౌడ్ కంప్యూటింగ్ ప్రాముఖ్యత, రియల్ టైమ్ అప్లికేషన్లను క్లౌడ్‌లో నిర్వహించే విధానం, స్కేలబిలిటీ సాధించే మార్గాలపై వివరించారు. అలాగే ఏపీఐ కీల అవసరం, వివిధ అప్లికేషన్ల అనుసంధానంలో వాటి పాత్ర, భద్రత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.మెషిన్ లెర్నింగ్ రంగంలో ఉన్న అవకాశాలు, పరిశ్రమల్లో వాటి వినియోగం గురించి వివరించడంతో పాటు, ప్రాజెక్ట్ అవసరానికి అనుగుణంగా సరైన ప్రోగ్రామింగ్ భాషను ఎంచుకోవడం ఎంత ముఖ్యమో తెలిపారు. విద్యార్థుల సందేహాలను నివ ృత్తి చేసినట్లు ఎ.ఐ.యం.యల్ విభాగాధిపతి డా. సి.హెచ్. హరికిషన్ తెలిపారు.ఈ కార్యక్రమానికి డా. పి.ఎస్. నవీన్ కుమార్ కన్వీనర్‌గా వ్యవహరించారు. గెస్ట్ లెక్చర్‌లో ఎ.ఐ.యం.యల్ విభాగాధిపతి డా. సి.హెచ్. హరికిషన్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా: ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: అనారోగ్య కారణాలవల్ల బాధపడుతూ సొంతగా వైద్యం చేసుకున్న వారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక వెసులుబాటు కల్పించేందుకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందించడం జరుగుతున్నదని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు.శనివారం వేమూరు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో అమృతలూరు, వేమూరు,కొల్లూరు మండలాలకు చెందిన 22 మందికి రూ 8,47,706 ల సీఎంఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.వేమూరు నియోజకవర్గం లో ఇప్పటివరకు రూ 6:30 కోట్లకు పైగా సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందించడం జరిగిందన్నారు.గత ప్రభుత్వం సీఎంఆర్ ఎఫ్ నిధులు ఏ ఒక్కరికి అందించలేదని గుర్తు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణకుమారి, టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,గాజుల వెంకటసుబ్బ య్య,మైనేని మురళీ కృష్ణ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్ ఉన్నారు.



## పిల్లలకు విద్యాభ్యాసంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి: సీడీపీఓ

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు ఆటపాటలతో కూడిన సులభతరమైన విద్యను ప్రత్యేకశ్రద్ధతో అంగన్వాడీ కార్యకర్తలు బోధించాలని ఐసిడిఎస్ వెలిగండ్ల సీడీపీఓ ఆషాబేగం అన్నారు. శనివారం సిఎస్ పురంలోని వి.ఆర్. నగర్ అంగన్వాడీ కేంద్రం నందు ఇసిసిఇ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలతో సిడిపిఓ సమావేశం నిర్వహించి చిన్నపిల్లలకు పూర్వప్రాథమిక విద్యను బోధించాలని పిల్లలకు మేధాశక్తి ఎక్కువగా ఉంటున్నట్లు త్వరితగతిన అర్థం చేసుకోగలరని ప్రభుత్వం ప్రీస్కూలు కింద అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అవసరమైన అన్ని వసతులు కల్పించినట్లు చిన్నపిల్లల విద్య సమగ్ర అభివృద్ధికి అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి సిబ్బంది ప్రత్యేకదృష్టి పెట్టాలని అంతేకాకుండా గ్రామాల్లో పరిశుభ్రత ఆరోగ్యసంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పిం చి గ్రామాల్లో అర్హతకలిగిన పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని ప్రభుత్వ లక్ష్యానికి అను గుణంగా అంగన్వాడీ కార్యకర్తలు కృషిచేయాలని సిడిపిఓ సూచించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ ఆషాబేగం, సూప రవైజర్ కృపావరం, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com





## ఘనంగా ఏడుకొండలు జన్మదిన వేడుకలు

పీసీపల్లి, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ పామూరు మండల అధ్యక్షులు దర్శి ఏడుకొండలు జన్మదిన వేడుకలు శనివారం సాయంత్రం జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మెగుళ్ళూరి మధుసూదన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించగా జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్శి ఏడుకొండలుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన సేన పార్టీ నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి దర్శి ఏడుకొండలు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. జనసేన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో పార్టీ మరింత బలపడేలా ఆయన నాయకత్వం కీలకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ వేడుకల్లో కొండిశెట్టి రవణయ్య, తడికమల్ల సుబ్బారావు, మెగుళ్ళూరి మధుసూదన్‌రావు, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవయ్య, ఇమ్మడిశెట్టి శ్రీను, చిన్న హజరత్, నవీన్, సుబ్బారావు, ఖాజా రంతుల్లా, బందారు రాజు, బత్తుల నాగేశ్వరరావు, సిద్దవటం తిరపతయ్య, రామిశెట్టి ప్రతాప్, రామిశెట్టి సునీల్, భువనేశ్వరం ప్రవీణ్, పసుపులేటి నారాయణ, బొంతల సుధీర్, నాని నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరంలో గొర్రెలు అపహరణ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పోలవరం గ్రామంలో గొర్రెలు అపహరణ జరిగిన సంఘటన చోటుచేసుకుంది ఆ గ్రామానికి చెందిన పిన్నేపల్లి వెంకయ్యకు చెందిన ఏడు గొర్రెలు అపహరణకు గురయ్యాయి. శనివారం తెల్లవారుజామున దొంగతనం జరిగి ఉండవచ్చునని బాధితుడు తెలిపారు. సుమారు లక్ష రూపాయల మేర నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు. దీనిపై ముండ్లమూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు.

## ఫ్లై ఓవర్ నిర్మించాలి

అర్ధవీడు, మేజర్‌న్యూస్: అర్ధవీడు మండల ప్రజల సౌకర్యార్థం నాగులవరం దగ్గర ఉన్న రైల్వే ట్రాక్ పై ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని మండల ప్రజలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో ప్రజలు అధికారుల సౌకర్యార్థం ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించినట్లయితే రాకపోకలు సులువుగా ఉండటమే గాక ప్రయాణ సౌలభ్యం కూడా సమయపాలన పాటించవచ్చునని వారు తెలిపారు. ప్రకటన తెలిపిన వారిలో సుబ్బయ్య, ఆదినారాయణ రెడ్డి, శరభారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, రవీంద్ర తదితరులు ఉన్నారు.

## గుప్త నిధుల కోసం తవ్వకాలు

రాచర్ల మేజర్‌న్యూస్: రాచర్ల మండలం ఎడవల్లి గ్రామపంచాయతీలో పురాతనమైన ఉమామహేశ్వర శివాలయంలో నందీశ్వరుడి విగ్రహం చుట్టూ కొంతమంది దుండగులు గుప్త నిధుల కోసంలి తవ్వకాలు జరిపినట్లుగా గ్రామస్తులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది



# నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

### సీఐ శ్రీనివాస్‌రావు స్పష్టీకరణ



పీసీపల్లి, మేజర్‌న్యూస్: పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, రోడ్డు భద్రతపై నియంత్రణ సాధించడమే లక్ష్యంగా పామూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మాకినేని శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు, జెసిబి డ్రైవర్లు, తోపుడు బండ్ల వ్యాపార నిర్వాహకులతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే ఇకపై హెచ్చరికలకే పరిమితం కాదు. అక్రమ పార్కింగ్, రోడ్ల ఆక్రమణ, నిర్లక్ష్య డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తప్పవు. ప్రజల ప్రాణాలే పోలీసుల తొలి ప్రాధాన్యం అని స్పష్టమైన హెచ్చరిక చేశారు. తహసిల్దార్ ఆర్.వాసుదేవరావు మాట్లాడుతూ రవాణా నియమాలు పాటించడం చట్టబద్ధ బాధ్యతతో పాటు సామాజిక కర్తవ్యమని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి ట్రాఫిక్ క్రమశిక్షణ అనివార్యమని తెలిపారు. మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల సహకారం లేకుండా శాశ్వత పరిష్కారం సాధ్యంకాదని, పోలీసులు చేపడుతున్న అవగాహన కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి జీ.అరవిందరెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు బిల్డర్, ఏఎస్సై జిలాని, పాలపర్తి వెంకటేశ్వర్లు, మెంట నరసింహారావు, పోలీస్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, తోపుడు బండ్ల వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

### ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బిఎస్ నారాయణరెడ్డి



రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని జె.పుల్లలచెరువు పై భాగంలో ఉన్న నల్లమల అటవీ ప్రాంతంలో స్వయంభుగా వెలసిన శ్రీ శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామివారి దర్శన భాగ్యం ఆ వైభోగం అంతా ఇంతా కాదు ప్రతి శనివారం వేలాదిగా భక్తులు తరలివచ్చి దర్శనం చేసుకుని వేదపండితులు అర్చకుల చేత వేద ఆశీర్వాదం పొందడం జరుగుతుంది. తీర్థ ప్రసాదాలు భక్తులకు అందిస్తారు. వారానికి ఒక్కరోజు తెరిచే రంగస్వామి కోసం వేయి కళ్ళతో ఎప్పుడు శనివారం వస్తుందని ఎదురు చూస్తూ ఉంటారు భక్తులు. వేరువేరు జిల్లాలు వేరువేరు రాష్ట్రాల నుండి రంగస్వామి భక్తులు వేలాదిగా తరలివస్తుంటారు ఈ నాలుగువారాలు కేయస్ పల్లెకు చెందిన కూరకాయల వ్యాపారి అంబటి నాగిరెడ్డి కుటుంబం భోజనానికి ఆర్థిక సాయం అందించారు. దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం స్వచ్ఛందంగా అందించాలని హృదయపూర్వకంగా కోరారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘసేవకులు స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు ఎర్రగొండపాలెం నారాయణరెడ్డి, పగిడి రంగస్వామిరెడ్డి వేలాదిమంది రంగస్వామి భక్తులు పాల్గొన్నారు.

# గిద్దలూరు టెన్నిస్ క్రీడాకారులు ముందంజ



గిద్దలూరు మేజర్‌న్యూస్: హిందూపూర్‌లో జరుగుచున్న ఆంధ్ర, తెలంగాణ మరియు కర్ణాటక 3 రాష్ట్రాల స్థాయి టెన్నిస్ పోటీలలో గిద్దలూరు టెన్నిస్ క్రీడాకారుల ముందంజ హిందూపూర్ లో జరుగుచున్న ఆంధ్ర, తెలంగాణ & కర్ణాటక రాష్ట్ర స్థాయి 550 మెన్ డబుల్స్‌లో రాము నరసరావుపేట & సుధా హైదరాబాద్ (హిందూపూర్) పై టపావలి గిద్దలూరు & రమేష్ మార్కాపురం వారు 2-7 స్కోర్ తో విజయం సాదించి క్వార్టర్ ఫైనల్ లోకి ప్రవేశించారు అలాగే 650 మెన్ డబుల్స్‌లో రసూల్ నరసరావుపేట & దేవా హిందూపూర్ పై కోటయ్యగౌడ్ గిద్దలూరు & ఐసయ్య పులివెందుల వారు 1-7స్కోర్‌తో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్‌లోకి ప్రవేశించారు హిందూపూర్ టెన్నిస్ టోర్నమెంట్‌లో విజయం సాధించిన గిద్దలూరు క్రీడాకారులైన టపా వలి మరియు కోటయ్య గౌడ్ లను ప్రకాశం జిల్లా లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులైన డాక్టర్ జి కె మోహన్ రెడ్డి గిద్దలూరు లాన్ టెన్నిస్ అసోసియేషన్ సెక్రటరీ షేక్ భాషా ట్రెజరర్ రంగయ్య స్థానిక టెన్నిస్ క్రీడాకారులు డాక్టర్ సందీప్ మహేష్ మురళి డాక్టర్ సతీష్ రామచంద్రరెడ్డి డాక్టర్ శ్రీనివాసులు ఎస్ బి ఐ రిటైర్డ్ మేనేజర్ గంజి రాఘవులు, గంజి శేఖర్ నారాయణ శివప్రసాద్ మరియు అబ్దుల్లా & మనోజ్ ఒక ప్రకటనలో అభినందనలు తెలిపినారు.

## హైస్కూలును సందర్శించిన జడ్పీ మాజీ చైర్మన్ ఈదర హరిబాబు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: శనివారం మండలం లోని అంబ వరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశా లను జిల్లాపరిషత్ మాజీచైర్మన్ ఈదర హరిబాబు సందర్శించారు. పాఠశాలలో వసతులు విద్యాభ్యాసం విద్యార్థుల హాజరు తదితర విషయాలను ప్రధానోపాధ్యాయుడు షరీఫ్, సిబ్బందిని హరిబాబు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు గ్రామానికి చెందిన దాతల సహకారం గురించి పాఠశాల ఉపాధ్యాయులు వివరించగా దాతల సహకారానికి అభినం దనలు తెలిపారు. ఈ సందర్భంగా గణిత దినోత్సవం సందర్భంగా పాఠశాలకు



చెందిన పదవతరగతి విద్యార్థి ప్రవీణ్ రంగులతో వేసిన శ్రీనివాసరామానుజన్ చిత్రపటాన్ని చూసి విద్యార్థి ప్రవీణ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈదర హరిబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఉన్నారు.



## ఘనంగా సిపిఐ శత వార్షికోత్సవాలు

దర్శి, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని సిపిఐ దర్శి నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఆర్.కరుణానిధి తెలిపారు. స్థానిక గుజ్జుల సరళదేవి భవన్‌సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ జెండాను పార్టీ సీనియర్ నాయకులు కల్లూరు పెద్ద ఆంజనేయులు ఆవిష్కరించారు. హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కరుణానిధి మాట్లాడారు. ఏఐటీయుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోటంశెట్టి హనుమంతరావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పేదల కోసం పోరాటం చేసే కమ్యూనిస్టులను, నక్సలైట్లను ఈ దేశంలో లేకుండా చేస్తామని ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అనంతరం సిపిఐ సీనియర్ నాయకులు బత్తుల రామయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో దర్శి పట్టణ కార్యదర్శి జూపల్లి కోటేశ్వరరావు, సిహెచ్ అరుణ, అంజమ్మ, బిజ్జాల శ్రీను, వి.శ్రీను, బిక్షాలు, చెన్నకేశవులు, సుబ్బారెడ్డి, ఊటికొండ.గోపి సిపిఐ సభ్యులు పాల్గొన్నారు.

## స్టాక్‌లో వ్యత్యాసంతో ఎరువుల అమ్మకాల నిలుపుదల



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ముండ్లమూరు, పసుపుగల్లు గ్రామాలలో సహాయ వ్యవసాయ సంచాలకులు, మార్కాపురం డి.బాలాజీ నాయక్ తనిఖీలు చేపట్టడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా దుకాణంలో ఉన్న స్టాకు, డి.బి.టిలో ఉన్న స్టాకుకు వ్యత్యాసం ఉన్నందున పసుపుగల్లు గ్రామంలోని శ్రీ సాయి శ్రీనివాస ట్రేడర్స్ నందు రూ.3,93,020 విలువగల ఎన్.పి.కె కాంప్లెక్స్ ఎరువులు (10- 26- 26 , 14- 35- 14 , 20- 20- 0- 13) అమ్మోనియం సల్ఫేట్, యం.ఓ.పి ఎరువుల అమ్మకాలను, ముండ్లమూరు గ్రామంలోని శ్రీనివాస ఫెర్టిలైజర్స్ నందు రూ.2,03,000 విలువ గల 20.20.0.13 ఎరువుల విక్రయాలను నిలుపుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తిరుమల రావు, వి.ఎ.ఎ తిప్ప స్వామి పాల్గొన్నారు.

## విద్యార్థులు నూరు శాతం విద్యాభివృద్ధి చెందాలి

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్:మండల విద్యాశాఖ అధికారి ఎం. వెంకటభాస్కర్ శనివారం పుల్లలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. 10వ తరగతి విద్యార్థుల 100 డేస్ యాక్షన్ ప్లాన్ అమలులో భాగంగా జరుగుతున్న స్టడీ అవర్స్, స్లిప్ టెస్టుల నిర్వహణపై ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హిందీ స్లిప్ టెస్ట్ నిర్వహణను పరిశీలించిన ఎం.వెంకటభాస్కర్, విద్యార్థుల ప్రగతి విశ్లేషణలో స్లిప్ టెస్టులు కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజూ స్లిప్ టెస్టులు నిర్వహించి, మార్కులను ఆన్లైన్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సంబంధిత ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో జరుగుతున్న బోధన విధానం, విద్యార్థుల హాజరు, పరీక్షా సన్నాహక చర్యలను కూడా ఆయన సమీక్షించారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయుడు ఎం.తార్య నాయక్ పాల్గొన్నారు.

# విబిజి రాంజీ ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: పట్నంలోని కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం శనివారం నిర్వహించడం జరిగినది,ఈ సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి కృష్ణమోహన్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ పని హక్కును కాలరాసి,గాంధీ పేరును తొలగించి జీ రాం జీ పేరుతో తెచ్చిన ఉపాధి కొత్త చట్టాన్ని రద్దు చేయాలి. 2005 చట్టాన్ని బలోపేతం చేసి అమలు చేయాలని సిపిఎం పార్టీ బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య డిమాండ్ చేశారుగత రెండు దశాబ్దాలుగా వ్యవసాయ కార్మికులకే కాకుండా సన్నా, సిన్న కారు రైతులకు అన్నం పెట్టిన లక్షలాది ఎకరాల పేదల భూమిని అభివృద్ధి చేసి. వేలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, పేదలకు ఆత్మస్థైర్యాన్ని,ఆర్థిక స్వాలంబ నను, భూస్వామ్య దౌర్జన్యాలను ఎదుర్కొనే శక్తి నిచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టాన్ని ఎన్డీఏ ప్రభుత్వం రద్దు చేసింది. గుండెకాయ లాంటి హక్కును కాలరాశి మొండెం లేని తలకాయ లాగా జీ రాం జీ పేరుతో కొత్త చట్టాన్ని తెచ్చి కోట్లాదిమంది పేదలకు బిజెపి నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం తీవ్రమైన ద్రోహం చేసిందని దుయ్యబట్టారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆట్ల బాలాజీ రెడ్డి కాంగ్రెస్ నాయకులు రవి, వృత్తి దారుల సంఘ జిల్లా కన్వీనర్ కే కొండయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి టి సుభాషిణి , సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎన్ కోటేశ్వరావు ,కే నాగేశ్వరావు పాల్గొన్నారు.



## ఘనంగా తులసికుమారి జన్మదిన వేడుకలు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జనసేన పార్టీ నాయకురాలు ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి మరియు తూర్పు సత్రం చైర్మన్ గుంటుపల్లి తులసి కుమారి జన్మదిన వేడుకలు జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో పటేల్ నగర్ జనసేన పార్టీ ఆఫీసులో శనివారం ఘనంగా నిర్వహించారు సందర్భంగా కేక్ కట్ చేసారు. పాల్గొన్నవారు టిడిపి బాపట్ల టౌన్ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్ కుమార్ జనసేన పార్టీ కర్లపాలెం మండల అధ్యక్షుడు మరియు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ బాపట్ల మండల అధ్యక్షుడు దాసరి ఏసుబాబు కారుమూరి ఆంజనేష్ పసుపులేటి మహేష్ తిరుమలశెట్టి దయాసాగర్ కొక్కిర్యాల రాజేంద్ర చిలకల సురేంద్ర బాబు విజయరావు నరేష్ సాంబ సతీష్ కంచర్లపల్లి నరేంద్ర కూచిపూడి దయాసింగ్ కూటమి నాయకులు పాల్గొన్నారు




## కుంకలమర్రులో రిసర్వే గ్రామసభపై అవగాహన

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం కుంకలమర్రు గ్రామంలో రి సర్వే గ్రామ సభ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నాగరాజు రెవిన్యూ సిబ్బంది గ్రామంలో ర్యాలీ నిర్వహించి రీ సర్వే కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. జనవరి 2 తేదీ నుండిరీ సర్వే కార్యక్రమం ప్రారంభమవుతుందని ఎప్పటినుంచో పరిష్కారం కానీ భూ సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం రీసర్వే కార్యక్రమం నిర్వహిస్తుందని రైతులు రీసర్వే జరుగుతున్న సమయంలో సంబంధిత పత్రాలతో హాజరయ్యి తమ భూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఆర్ ఐ వీఆర్వోలు సర్వేయర్లు ఉమ్మడి కోటమి నాయకులు బంగారు బాబు తదితరులు పాల్గొన్నారు.



## వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై పాలకవర్గ సమావేశం

అద్దంకి,మేజర్‌న్యూస్: అద్దంకి మండలం సింగరకొండ పై వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో శనివారం పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 30వ తేదీ జరగనున్న వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) సందర్భంగా భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు ఏర్పాట్ల చేయుట గురించి మరియు రాబోవు సంక్రాంతి పండగ సందర్భముగా భోగి పండుగ రోజున మహిళలకు ముగ్గుల పోటీలు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి కరావలంబ స్తోత్రం పఠనం పోటీలు, సింగరకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్థల పురాణం మరియు నృసింహ అవతారంపై క్విజ్ పోటీలు, 15 సంవత్సరముల లోపు బాల బాలికలకు హనుమాన్ చాలీసా పఠనం పోటీలు ఏర్పాటు చేయుటకు పాలకమండలి ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగినదని పాలకమండలి చైర్మన్ గుంజు శ్రీనివాసరావు, ఈవో మద్దినేని శ్రీనివాసరావు లు తెలిపారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

పర్చూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంటర్ అపోలో స్పెక్ట్రా హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో. కొల్ల సాకేత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొల్ల శ్రీనివాసరావు లక్ష్మి ప్రవాస భారతీయుల ఆర్థిక సహాయంతో ఆదివారం రోటరీ భవనంలో నిర్వహించే. ఉచిత వైద్య శిబిరంలో గైనకాలజిస్ట్, జనరల్ సర్జరీ, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్, న్యూరాలజీ,సంబందిచినవైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్టు రోటరీ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ ఒక ప్రకటన తెలిపారు.

## 1996-2000 పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజినీరింగ్ కాలేజీ లోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (EEE) విభాగానికి చెందిన 1996-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబిలీ వేడుకలు శనివారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థి జీవితానికి 25 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది. ఈ వేడుకకు బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు పారేపల్లి చంద్రశేఖర్ రావు, కార్యదర్శి మానం నాగేశ్వరరావు,దొడ్డప్పనేని వెంకయ్య చౌదరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భ ంగా అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావ మాట్లాడుతూ, బాపట్ల ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడటం కళాశాలకు గర్వకారణమని తెలిపారు. పూర్వ విద్యార్థుల కళాశాలతో నిరంతర అనుబంధం కొనసాగిస్తూ విద్యా ప్రమాణాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్మారక ఫోటో సెషన్స్ తో పాటు సిల్వర్ జూబ్లీ వేడుకలు విజయవంతంగా ముగిశాయి కళాశాల ఈఈఈ విభాగం చరిత్రలో ఒక చిరస్మరణీయ ఘట్టంగా నిలిచింది కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ రమాదేవి ఎన్ కార్తీక్ పూర్వ విద్యార్థి సాయిబాబు కార్యదర్శి బాలాజీ అధ్యాపకులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు అడ్వాన్స్ నూతన సంవత్సర శుభాకాంక్షలు



బాపట్ల మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్ర మాజీ ఉపసభాపతి, వైయస్సార్సీపి మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి కి అడ్వాన్స్ నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలిపిన మాల్యాద్రి ఇనగలూరి. సందర్భంగా బాపట్ల పట్టణం 10వ వార్డు పార్టీ నాయకులు ఘనంగా అడ్వాన్స్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేయించి, కోన రఘుపతి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పట్ల ఆయన చూపిస్తున్న నిబద్ధత, ప్రజాసేవకు అంకితభావం అభినందనీయమని నాయకులు కార్యకర్తలు పేర్కొన్నారు. కోన రఘుపతి మాట్లాడుతూ, పార్టీ బలోపేతం, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ కోసం మరింత కృషి చేస్తానని, వైసీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమం బాపట్ల జిల్లా బూత్ కమిటీ ఉపాధ్యక్షులు మరియు 10వ వార్డు ఇంచార్జ్ ఇనగలూరి మాల్యాద్రి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు నన్నం వెంకటేశ్వర్లు చేబ్రోలు వెంకటేశ్వర్లు పుసులూరి వీర రాజశేఖర్ దుగ్గిపోగు సామేలు అత్తింటి ప్రభుదాస్ సంధి రెడ్డి వెంకట్ రెడ్డి జెన్నిపోగు నెహెమ్యా పులి బజ్జి మరియ దాసు అంబటి డేటా పాల్ బుజ్జి రాజేష్ గంగయ్య రామారావు బెజవాడ సునీల్ యూత్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సంవత్సర వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

## నేడు వెంకటేశ్వరస్వామి వారి కల్యాణ మహోత్సవం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్ర మైన భట్టిప్రోలు లో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానములు,దాస సాహిత్య ప్రాజెక్టు వారి సౌజన్యంతో శ్రీ పద్మావతి శ్రీనివాస భజన మండలి భట్టిప్రోలు వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.పూజా కార్యక్రమంలో తూను గుంట్ల సందీప్,శాలిని,తూనుగుంట్ల నారాయణ సన్నిహిత్, రేణుకా దేవి, తూను గుంట్ల సాయి వివేక్, సాయి లక్ష్మీ శిరీష, తూనుగుంట్ల వరుణ్ గణేష్..రమ్యశ్రీ దంపతులు పాల్గొని పూజలు నిర్వహిస్తారని వారు తెలిపారు. పూజా కార్యక్రమాన్ని శ్రీమాన్ దీవి నాగ శేషు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గడ్డిపాటి శ్రీనివాసరావు విచ్చేస్తారన్నారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి ఈకార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా నిర్వాహకులు కోరారు.



## సేంద్రీయ వ్యవసాయంతో నాణ్యమైన ఉత్పత్తులు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకుండా ప్రక ృతి సిద్ధమైన పద్ధతులలో వ్యవసాయం చేయడం వల్ల నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని ప్రక ృతి వ్యవసాయం డిస్ట్రిక్ ప్రాజెక్టు మేనేజర్ హుస్సేన్ అన్నారు. కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయం,నేచురల్ ఫామింగ్ పై వి ఏ ఏ లు,వి ఓ ఏ లకు మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ ప్రక ృతి వ్యవసాయం వల్ల నెలలోని సూక్ష్మజీవులు జీవ వైవిధ్యం వృద్ధి చెందుతాయన్నారు. తద్వారా వ్యవసాయంలో నాణ్యమైన ఉత్పత్తులతో పాటు ఖర్చులు తగ్గి భూమి కూడా సారవంతంగా ఉంటుందన్నారు. ప్రక ృతి వ్యవసాయంలో ఆదర్శ రైతులు మోహిద్దీన్ బేగ్,శ్రీనివాసరావు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి సుమంత్ కుమార్ ,ఏ పి ఎం శ్రీనివాసులు,మాస్టర్ ట్రైనర్ శ్రీకాంత్, నాచురల్ ఫామింగ్ లక్ష్మీప్రసన్న, విస్తారణాధికారి భాగ్యలక్ష్మి,యూనిట్ ఇంచార్జి మన్నెం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



## ప్రకృతి వ్యవసాయంపై సమావేశం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం లోని మండల మహిళ సమాఖ్య అధికారి ప్రసాద్ బాబు అధ్యక్షతన ప్రకృతి వ్యవసాయంపై మండల కన్వర్జెన్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగాఏపిఎం మాట్లాడుతూ ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు రావల్సిన అవసరం వుందని తెలిపారు. మహిళా సంఘాలు ఈ ప్రక ృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకువెళ్లడం లో ప్రధాన పాత్ర పోషించాలని తెలిపారు. మన ఆరోగ్యం, మన పిల్లల భవిష్యత్తు కోసం ఈ ప్రక ృతి వ్యవసాయం చేయాల్సిన అవసరం వుందని తెలియచేసారు. అద్దంకి మండలం వ్యవసాయ అధికారి వెంకట కృష్ణ మాట్లాడుతూ 2026 లో ఎన్ ఎం ఎన్ ఎఫ్ గురించి వివరించారు. ప్రతి రైతు తన పొలంలో పీఎండీఎస్ వేయడం ద్వారా భూమి బాగుపడుతుందని తెలిపారు. ఈ ప్రక ృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకువెళ్లాలని వివోఎ లకు సూచించారు. ఆదర్శ రైతులు నరిశెట్టి రమేష్ మరియు సుభాష్ చంద్రబోస్ ప్రకృతి వ్యవసాయం విధానంలో వారి అనుభవాలును వారు తెలియజేయడం జరిగింది. సమావేశంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు , వివో అధ్యక్షులు, వివో ఏ లు, వి ఈ ఓ లు, వి ఏ ఏ లు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై మేయర్ సమీక్ష



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: నగరంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలమీద నగర మేయర్ గంగాడ సుజాత సమీక్షించారు. శనివారం కార్పొరేషన్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో అన్నీ సెక్షన్‌ల ఉన్నతాధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని పలు ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. నగరంలో ఆస్థిపన్నులు, ఖాళీ స్థలాల పన్నులు, నీటి పన్నుల వసూళ్ల వివరాలు అడిగి తెలుసు కున్నారు. అన్నీ సెక్షన్‌ల సిబ్బంది పన్నుల వసూళ్లమీద దృష్టి సారించాలని ఆదేశించారు. రానున్న ఏడాది బడ్జెట్ ప్రతిపాదనలు అన్నీ సెక్షన్‌ల ఉన్నతాధికారులు రూపొందించాలని సూచించారు. సమావేశంలో కార్పొరేషన్ కమిషనర్ కె వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ కమిషనర్ రాం భూపాల్‌రెడ్డి, ఇంజినీర్ ఏసయ్య, హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, మేనేజర్ పి శ్రీహరి, రెవిన్యూ అధికారి బాస్కర్, శానిటరి సూపర్ వైజర్ ఎన్ పిచ్చయ్య, అకౌంటెంట్ శ్రీనివాసరెడ్డి, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# చనిపోయిన వారి ఓట్లు తొలగించాలి: డీఆర్వో



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో చనిపోయిన వారి ఓట్లు గుర్తించి అధికారులు తొలిగించాలని జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు సూచించారు. శనివారం ప్రకాశం భవనంలోని డీఆర్వో ఛాంబర్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ జిల్లా అధికారులు వెంటనే జిల్లాలోని అన్ని నియోజకవర్గలలో చనిపోయిన వారి ఓట్లను గుర్తించి వెంటనే వారి ఓట్లను తొలిగించాలని అధికారులను కోరారు. వెంటనే అన్ని నియోజకవర్గలలో పోలింగ్ బూత్ లెవల్ ఏజెంట్లను రాజకీయ పార్టీల వారు ఏర్పాటు చేసుకోవాలని, రెండేసి ఓట్లును కలిగిన వారు వెంటనే రెండవ ఓటును రద్దు చేసుకుని, మీరు నివాసం ఉన్న చోట మాత్రమే ఓటును కలిగి వుండాలని అయన జిల్లాలోని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఓటుకు ఆధార్ అనుసంధానం చేసుకొని వారు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరలు నిండిన యువత ఓట్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, డి మంజునాథ్‌రెడ్డి, ఏఈఆర్‌వో ఏ. కుమార్, ఎస్. జాన్సన్, బ్రహ్మయ్య, జాన్సన్, బ్రహ్మయ్య, జిల్లా ఎలక్షన్ సెల్ సూపరంటెండ్ శ్రీనివాసరావు, ఒంగోలు తాసిల్దార్ మధుసూదన్, పొలిటికల్ పార్టీల ప్రతినిధులు వైసీపీ దామరాజు క్రాంతికుమార్, జిల్లా వైసీపీ ఎలక్షన్ సెల్ రీప్రజెటీటివ్, కాంగ్రెస్ ఎస్‌కె రసూల్, టీడీపీ కొణికి వెంకటరావు, బీజేపీ గుర్రం సత్యం, సిపిఎం రఘురామ్, జనసేన రమేష్, జిల్లా ఎలక్షన్ ఆఫీస్ నుండి ఉపేంద్ర, డిటి రాజశేఖర్ రెడ్డి, ఒంగోలు నుండి డిటి సలోమి తదితరులుపాల్గొన్నారు.

## అనధికారిక లే అవుట్లు తొలగింపు



ఒంగోలు కార్పొరేషన్, మేజర్ న్యూస్: నగరంలోని పలు సర్వే నెంబర్లలో అనుమతి లేకుండా ఏర్పాటుచేసిన అనధికారిక లే అవుట్లను నగరపాలక సంస్థ ప్రణాళికా విభాగం అధికారులు శనివారం తొలగించారు. వెంకటేశ్వరకాలనీ సచివాలయం పరిధిలో ముక్తినూతలపాడు సర్వే నెంబర్ 220,209లలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. జెబిసి సాయంతో హద్దురాళ్లను తొలగించారు. కార్యక్రమాన్ని ప్రణాళికా విభాగం అసిస్టెంట్ సిటి ప్లానర్ జడ్ సుధాకర్, టిపిఓ కె బాబారావు, టిపిఎస్ షేక్ రసూల్‌లు పర్యవేక్షించారు. అనుమతి లేని లే అవుట్లను వెంటనే క్రమబద్ధీకరించుకోవాలని, లేని పక్షంలో హద్దురాళ్లు తొలగించి, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎసిపి సుధాకర్ ఈసందర్భంగా హెచ్చరించారు.

## జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఉమామహేశ్వరపురం విద్యార్థిని ఎంపిక



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఉమామహేశ్వరపురం విద్యార్థి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు బి.మాధవి తెలిపారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బి.భాగ్యశ్రీ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. హర్యానా రాష్ట్రంలోని పొట్టోడాలో జరిగే జనవరి 6న జరిగే జాతీయ స్థాయి పోటీల్లో భాగ్యశ్రీ పాల్గొంటుందని ఆయన తెలిపారు. జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధించి పాఠశాలకు జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆకాంక్షించారు. భాగ్యశ్రీని హెచ్‌ఎం మాధవితో పాటు పిడి తిరుపతి స్వామి ఉపాధ్యాయులు అభినందించారు.

# యర్రగొండపాలెం టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్

**ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని ఎరిక్షన్ బాబు హామీ**



యర్రగొండపాలెం మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజల అర్జీలతో సాగింది. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని పరిష్కార మార్గాలపై చర్చించేందుకు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రజాదర్బార్‌కు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చి తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పించారు. అర్జీలు స్వీకరించిన ఎరిక్షన్ బాబు ప్రతీ సమస్యను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల మాట వినడం, వారి కష్టాలు అర్థం చేసుకోవడం,రాజకీయాలు ప్రజలకు అండగా నిలిచే విధంగా ఉండాలనేది తన సంకల్పమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి, కూటమి నేతలు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

- టిడిపి బలోపేతానికి లక్ష్యంగా పనిచేయాలి
- నియోజకవర్గ పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మంచౌదరి

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక టిడిపి కార్యాలయంలో ఎంఎల్సీ, జోనల్ టిడిపి అధ్యక్షుడు రాంగోపాల్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు నాదెండ్ల బ్రహ్మం చౌదరి, నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబుతో కలసి అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, గ్రామ కమిటీ, క్లస్టర్, యూనిట్, బూత్ లెవల్ వివిధ కమిటీల సభ్యులతో శనివారం సమావేశం నిర్వహించారు. నాయకులతో విడివిడిగా మాట్లాడి ఉన్న సమస్యలు, పార్టీ పటిష్టతపై వారి నుండి అభిప్రాయాలు తీసుకొని పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు. నూతన కమిటీలు త్వరలో ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అనంతరం బ్రహ్మం చౌదరి, ఎరిక్షన్ బాబుతో కలసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రామ్‌గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో ఎప్పుడూ లేని విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న విషయాన్ని ప్రజలకు వివరిస్తూ ఎక్కడ కూడా డబ్బుకు తావు లేకండా అన్ని గ్రామ పంచాయతీల్లో వందకు వంద శాతం టిడిపి గెలుపుకు కృషి చేయాలని కోరారు. గ్రామాల్లో ఉన్న చిన్న చిన్న సమస్యలు, పదవులు, పోస్టులు పంపకాల విషయంలో పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని హామి ఇచ్చారు. కొంత మంది స్వార్ధపరుల వల్ల ఏఎంసి చైర్మన్ పదవి గురించి కోర్టులో వేశారని దాని కోసం ప్రభుత్వం తరుపున న్యాయం జరిగేలా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ కన్వీనర్లు చిట్యాల వెంగళరెడ్డి, పోట్ల గోవింద్, మేకల వలరాజు, మాజబు, శ్రీనివాస్ రెడ్డి, ఎస్టీ కార్పొరేషన్ డైరెక్టర్ సేవా నాయక్, నాయకులు చేకూరి సుబ్బారావు, తోట



మహేష్ నాయుడు, బివి సుబ్బారెడ్డి, మంత్రు నాయక్, పయ్యావుల ప్రసాద్, వేగినాటి శ్రీనివాస్, వెంకట కోటయ్య, మల్లిఖార్జున రావు, కేసనపల్లి మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

# 30న తిరుమలనాథస్వామి దేవస్థానంలో వైకుంఠ ద్వారదర్శనం

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: వైకుంఠ ఏకాదశి వేడుకల సందర్భంగా ఈనెల 30వ తేది మంగళవారం మండలంలోని అయ్యలూరివారిపల్లె సమీపంలో తిరుమలకొండపై వెలసిన చరిత్రకలిగిన మహిమాన్వితమైన శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాధస్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి వేడుకల సందరరేగా ఉత్తరద్వార దర్శనం ఏర్పాటు చేసినట్లు దేవస్థానం నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానంలో ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు ఉత్తరద్వారం ద్వారా దర్శనం ఏర్పాటు చేస్తున్నట్లు అదేవిధంగా శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథస్వామి వార్లకు పల్లకీ ఉత్సవం తదుపరి భక్తులకు మహాభోజన వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భక్తులకు అయ్యలూరివారిపల్లె నుండి దేవస్థానం వరకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించినట్లు కావున భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథ స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి వైకుంఠ ఏకాదశి వేడుకలను విజయవంతం చేయాలని దేవస్థానం నిర్వాహకులు తెలిపారు.



## అడిషనల్ లోడ్ స్వచ్ఛందంగా పెంచుకుంటే 50శాతం రాయితీ: ఈఈ శ్రీనివాసులు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: గృహ సర్వీసు నంబర్లకు అదనపు లోడు స్వచ్ఛందంగా పెంచుకుంటే విద్యుత్ శాఖ 50శాతం తగ్గింపు సౌకర్యం కల్పించిందని విద్యుత్ శాఖ ఈఈ పి.శ్రీనివాసులు తెలిపారు. విద్యుత్ సబ్ స్టేషన్ నందు సిబ్బందితో శనివారం ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొండి బకాయిలపై దృష్టి సారించాలని కోరారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కరించాలని కోరారు. గ్రామాల్లోని ప్రజలకు సోలార్‌పై అవగాహన కల్పించి ఏర్పాటు చేసుకునే విధంగా సిబ్బంది కృషి చేయాలని ఈఈ శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ అంకమ్మరావు సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీడీవో, ఎస్ఐ



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నాడు మధ్యాహ్నం భోజనాన్ని స్థానిక ఎంపీడీవో ఎస్.సత్యం, ఎస్సై జె.నాగరాజులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శనివారం విద్యార్థులకు అందించాల్సిన మెనూ విద్యార్థులను అడిగి తెలుసుకుని మధ్యాహ్నం భోజనంలో సమస్యలు ఏమైనా ఉన్నాయ భోజనం సంతృప్తికరంగా రుచికరంగా ఉందా లేదా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే వంటకు సంబంధించిన సిబ్బందితో పాఠశాల నుండి సక్రమంగా వంట సరుకు సంబంధించినది అన్ని అందుతున్నాయా లేదా స్టాకు వివరాలను అని అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం ఎస్ఎస్సి విద్యార్థులకు వందరోజుల పరీక్షలకు సిద్ధపరిచే కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల స్టడీ అవర్స్‌ను కూడా ఎంఈఓతో కలిసి పరిశీలించడం జరిగింది. అలాగే పాఠశాలలోని పారిశుద్ధ్య ఏర్పాట్లను పరిశీలించి విద్యార్థులకు ఉపయోగించే బాత్రూములను ఎప్పటికప్పుడు శుభ్రపరిచి ఎటువంటి అపరిశుభ్రత లేకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మిరప తోటలను పరిశీలించిన ఉద్యాన శాఖాధికారిణి సంధ్య



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని రాపర్ల, నాగులప్పలపాడు గ్రామాల్లో ఉద్యాన శాఖాధికారిణి డి. సంధ్య మిరప తోటలను పరిశీలించారు. ప్రస్తుతం మిరప తోటల్లో తామర పురుగు మళ్లీ, తెల్ల దోమ ఉధృతి ఎక్కువగా ఉండటం గమనించారు. రైతు సోదరులు కేవలం పురుగుమందులే మాత్రమే కాకుండా జీవ నియంత్రణ పద్ధతులు, సమగ్ర సస్రక్షణ చర్యలు పాటించడం ద్వారా తామర పురుగును సమర్థవంతంగా అరికట్టవచ్చునని తెలిపారు. ముఖ్యంగా తామర, తెల్ల దోమ నివారణకు గులుగు రంగు, పసుపు రంగు జిగురట్టలను ఎకరాకు 40 చొప్పున పంట కంటే ఎత్తులో పెట్టుకోవాలని సూచించారు. ఒకవేళ అట్టలు నిండిపోతే వెంటనే మార్చుకోవాలి అని సూచించారు. కొత్తగా నాటిన మిరప తోటలలో ఫిబ్రోనిల్ ఎకరాకు 8 కేజీలు చొప్పున చల్లుకోవడం ద్వారా తామర పురుగును 45 రోజుల వరకు పంటను ఆశించకుండా నివారించుకోవచ్చని తెలిపారు. సూక్ష్మ పోషకల మిశ్రమాన్ని ఐదు రోజులకొకసారి కచ్చితంగా అందించాలని, దాని వలన రోగనిరోధక శక్తి పెరిగి తట్టుకోగలుగుతుందన్నారు. రైతులు ఎటువంటి బయోమందులు వాడరాదని తెలిపారు.

# ‘మీకోసం’ సేవలను వినియోగించుకోండి:కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ :
‘మీకోసం’ కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 29వ తేదీన సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గ్రామాలాభివృద్ధికి కూటమి ప్రాధాన్యత: ఎంఎం కొండయ్య



**మొదటి పేజీ తరువాయి** దేవాంగపూరి గ్రామాల్లో 1.50 కోట్లతో కొత్త రోడ్ల నిర్మాణానికి శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ, నియోజకవర్గంలోని అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని, రోడ్ల నిర్మాణం ఇతర మౌలిక సదుపాయాల ద్వారా గ్రామాల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్, మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, తోటవారిపాలెం గ్రామాధ్యక్షుడు నాగరాజు, రామకృష్ణాపురం గ్రామాధ్యక్షుడు బాబు, దేవాంగపూరి గ్రామాధ్యక్షులు లలితమోహన్, సిద్ది బుజ్జేశ్వరరావు, బూదాటి నాగేశ్వరరావు, నాదెళ్ల కోటేశ్వరరావు, పూస హరిబాబు, గోపి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లలిత, పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్ మరియు వివిధ హోదాలో నాయకులు పాల్గొన్నారు.

# మలబార్‌లో ‘మైన్ డైమండ్స్ షో’ ప్రారంభం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఒంగోలు షోరూంలో ‘మైన్ డైమండ్స్ షో’ని ప్రారంభించారు. డిసెంబర్ 27 తేదీ నుండి 31వ తేదీ వరకు షో కొనసాగనుంది. ముఖ్య అతిథిగా మేయర్ గంగాడ సుజాత విచ్చేసి మైన్ డైమండ్స్ షోని ప్రారంభించారు. ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు. వినియోగదారులు కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువలో 10 శాతం ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చు. తద్వారా భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండి లబ్ది పొందవచ్చు. ఈ ఆఫరు ద్వారా నగలు కొనుగోలు చేసిన వారు, బుక్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసిన రోజు ధర, ఏ ధర తక్కువ ఉంటే ఆ ధర చెల్లించే సదవకాశం ఉంది. ఈ ప్రదర్శనలో, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రత్యేకమైన ఆఫర్లను సైతం అందిస్తోంది. డైమండ్ విలువపై 30 శాతం వరకు తగ్గింపు అన్ని బంగారు, అన్ కట్, రత్నాభరణాల తరుగు చార్జీల 30 శాతం వరకు తగ్గింపు, ఈ ఆఫర్ 18 జనవరి 2026 తేదీ వరకు మాత్రమే, వినియోగదారులు పొందవచ్చు. నియమ, నిబంధనలు వర్తిస్తాయని తెలిపారు.

## అధికారులతో పంచాయతీ అధికారి సమీక్ష

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రకాశం జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు పంచాయతీ అభివృద్ధి అధికారులతో స్వామిత్వ ఫేజ్ 2, 3 జల సురక్ష మాసం క్యాంపెయిన్ఇంటి పన్నుల వసూలు నాన్ టాక్స్ ఎంట్రీ స్పెషల్ శానిటేషన్ డ్రైవ్(26.12.2025 నుంచి 04.01.2026 వరకు), చెత్త సేకరణలో వన్ బిన్ వన్ బ్యాగ్ సిస్టం, క్లాప్ మిత్ర రెమ్యూనరేషన్ డిసెంబర్ 2025 వరకు చెల్లింపు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు15 ఆర్థిక సంఘం నిధులు వినియోగం వంటి అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ప్రతి గ్రామంలో రోజువారి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పనులు సమయానుసారంగా నిర్వహించాలి. స్వామిత్వ మ్యాపింగ్ డేటా అప్డేట్‌లు ఖచ్చితంగా పూర్తి చేయాలి. చెత్తకుప్పలు ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్లపై ఉండకూడదు వెంటనే క్లియర్ చేయాలి. రోడ్ల వెంబడి ఎక్కడ పశువుల పేడ దెబ్బలు ఉండకూడదు రైతుతో ఒప్పందం కుదుర్చుకొని చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి (50:50 రేషియోలో) తరలించాలి అధికారులు సూచనలను ఖచ్చితంగా పాటించి గ్రామాలలో శుభ్రతను మరింత మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.రంగ సుబ్బారాయుడు, డిప్యూటీ ఎంపీడీవో జయ ప్రకాష్, పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.






## రీసర్వేపై ర్యాలీ నిర్వహించిన తాసిల్దార్ భాగ్యలక్ష్మి

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నల్లగుంట్ల గ్రామంలో జరగనున్న రీ సర్వే గురించి అవగాహన పరచటానికి తాసిల్దార్ డి.భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో సిబ్బంది శనివారం ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రీ సర్వే ఫోర్త్ ఫేస్‌లో భాగంగా మండలంలోని నల్లగుంట్ల, లింగారెడ్డిపల్లి, కృష?ంపల్లి, ఎడమకల్లు గ్రామాలను గుర్తించడం జరిగిందని, అందులో భాగంగా జనవరి రెండో తేదీ నుంచి రీ సర్వే ప్రారంభం కానున్నందున, గ్రామసభలు ర్యాలీల ద్వారా సంబంధించిన గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, అనంతరం అన్ని గ్రామాలలో రీ సర్వే ప్రారంభమవుతుందని తాసిల్దార్ భాగ్యలక్ష్మి తెలియజేశారు. రీ సర్వే ద్వారా గ్రామంలోని అందరి పొలాలు క్రమబద్ధీకరణ జరిగి ఎవరి పొలాలు వాళ్లకి సంబంధించిన డాక్యుమెంట్ల ప్రకారం ఆ సంబంధించిన యజమానులు అన్నింటితో రీ సర్వే జరిగే రోజుల్లో అలాగే గ్రామ సభలో పాల్గొని, వారికి సంబంధించిన వినతులు తెలియజేసినట్లయితే, ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎవరి భూమికి వారికి కట్టుదిట్టం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రీ సర్వేను నిర్వహిస్తుందని, కావున ప్రజలందరూ రీసర్వై గురించి ముందుగా అవగాహన చేసుకుని సంబంధించిన పొలాల యజమానులు అందరూ రీ సర్వేలో పాల్గొనేలా సమాచారం అందించి రీ సర్వేను విజయవంతం చేయాలని తాసిల్దార్ తెలియజేశారు.

# బాపట్ల జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేయాలి: ఎస్పీ

సూర్యప్రతినిధి, బాపట్ల





పర్యాటకంగా అభివ ృద్ధి చెందుతున్న బాపట్ల జిల్లాకు మంచి గుర్తింపు వచ్చే విధంగా నడుచుకోవాలి జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ సూచించారు. నూతన సంవత్సరం, ఇతర వేడుకల సందర్భంగారిసార్ట్స్, రెస్టారెంట్లు, హోటళ్లలో ఏవైనా కార్యక్రమాలు నిర్వహించాలంటే తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. లిక్కర్ పార్టీలకు అనుమతి లేదని, అటువంటివి ఎవరైనా నిర్వహిస్తే ఉపేక్షించబోమని హెచ్చరిం చారు. చట్ట వ్యతిరేకంగా ఏవైనా కార్యక్రమాలు చేపడితే చర్యలు తీవ్రంగా ఉంటాయని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయ సమావేశ హాలులో బాపట్ల జిల్లా పరిధిలోని ప్రధానంగా సూర్యలంక, పాండురంగాపురం, వాడరేవు, రామాపురం బీచ్‌లు తదితర ముఖ్య ప్రదేశాలలో ఉన్న రిసార్ట్స్, హోటల్ నిర్వాహకులతో జిల్లా ఎస్పీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లాకు విశాలమైన సముద్ర తీరం ఉందన్నారు. జిల్లాలో సుమారు 60 రిసార్ట్స్, హోటల్ లు ఉన్నాయని, ఇవి మరింతగా పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ ప్రాంతాలకు చుట్టుపక్క జిల్లాలతో పాటు తెలంగాణ వంటి ఇతర రాష్ట్రాల నుండి కూడా అధిక సంఖ్యలో యాత్రికులు వస్తుంటారన్నారు. ప్రభుత్వం కూడా బాపట్ల జిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికా పరంగా ముందుకు వెళ్తోందన్నారు. సూర్యలంక సముద్ర తీరాన్ని మరింత పర్యాటక సుందరంగా తీర్చిదిద్దేందుకు ఇటీవల ప్రభుత్వం నిధులను కూడా విడుదల చేయడం జరిగింద న్నారు. బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు, చీరాల డీఎస్పీ ఎం.డి. మోయిన్, సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, ఎస్‌బీ సీఐ జి. నారాయణ, బాపట్ల రూరల్ స్టేషన్ సీఐ కె. శ్రీనివాసరావు, చీరాల రూరల్ సర్కిల్ సీఐ పి. శేషగిరి, బాపట్ల జిల్లా పరిధిలోని సముద్ర తీర ప్రాంతాల్లో ఉన్న రిసార్ట్స్, హోటల్ యజమానులు, నిర్వాహకులు పాల్గొన్నారు.



## ధనుర్మాస ప్రత్యేక పూజలు

నగరం, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని జిల్లేపల్లి, నగరం- శ్రీగిరిపురంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి వార్లకు మార్గశిర మాస, ధనుర్మాస ప్రత్యేక పూజలు శనివారం నిర్వహించారు. అర్చకులు శానం సౌభాగ్యారావు మాట్లాడుతూ ధుర్మాసంలో స్వామివారికా ప్రత్యేక పూజలు, జనవరి 14న గోదా రంగనాయకస్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించను న్నామన్నారు. భజన సంకీర్తనలను పడమటపాలెం భజన భక్త సమాజం వారు నిర్వహించారు. జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు సత్సంగం నిర్వహించారు. భక్తులకు జిల్లేపల్లిలో చావా గోపాలరావు, నాగేశ్వరరావు, విజయ, ఆషారాణిలు సమకూర్చిన అన్నప్రసాదాన్ని అందజేశారు.

## టీచర్స్ క్రికెట్ పోటీలకు కొండలరావు, రమేష్



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఇద్దరు ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయి టీచర్స్ క్రికెట్ టోర్నమెంట్ కు ఎంపికైనట్లు మండల విద్యాశా ఖాధి కారులు పీవీ రత్నం,పీ.వీ రమణయ్య శనివారం తెలి పారు.పెద్దపట్టపుపాలెం పంచాయ తీలోని రెడ్డిపాలెం ప్రా థమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దన్యాసి.కొండల రావు,భీమవరం ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వేల్పుల.రమేష్ ఈనెల 25,26 తేదీల్లో నె ల్లూరులో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో కందుకూరు డివిజన్ విన్నర్స్ టీం ఉలవపాడు మండల జట్టులో ప్రతిభ కనపరిచి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు.ఇరువురు వచ్చే నెలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొంటారు.మండలం నుండి ఇద్దరు ఉపాధ్యాయులు రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ కు ఎంపికై నందుకు కందుకూరు డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పి.నరసింహరావు,మండల విద్యాశాఖాధి కారులు,ఉపా ధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.



## బీసీ సంక్షేమ బాలికల వసతిగృహాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన టంగుటూరులోని మహాత్మ జ్యోతిరావు పూలే బిసి సంక్షేమ బాలికల వసతి గృహాన్ని మండల తహసిల్దార్ గుండ్లతోటి ఆంజనేయులు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వసతిగృహంలోని సదుపాయాలు గురించి, పరిశుభ్రత గురించి వార్డెన్‌ని అడిగి విషయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని బాలికలతో పాటు తహసిల్దార్ క్రింద కూర్చొని బాలికలతో పాటు భోజనం రుచి చూసి మెనూ ప్రకారం ప్రతిరోజు బాలికలకు భోజన పదార్థాలు పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు న్యాయవిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి




బల్లికురవ, మేజర్‌న్యూస్: పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు న్యాయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని నరసరావుపేట జూనియర్ సివిల్ జడ్జి ఆశీర్వాదం పాల్,తిరువూరు న్యాయమూర్తి సింధూరలు అన్నారు. శనివారం మండలంలోని మల్లాయపాలెం పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి వీరు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అట్లూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాల స్థాయి నుండి చట్టాలు,వాటి ద్వారా కలిగే హక్కులు, వాటిని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి అనే అంశాల పట్ల అవగాహన అలవర్చుకోవాలన్నారు. అప్పుడే న్యాయాన్ని పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తుపై పాఠశాల స్థాయి నుండే ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయగా, మధ్యాహ్న భోజన వితరణ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చే సిన ముఖ్య అతిథులుగా ఇరువురు న్యాయమూర్తులు తల్లి, తనయలు కావటం గమనార్హం. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేంద్ర కుమార్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా పలువురు అధికారులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అద్దంకిలో సృజనా సాహిత్య సమావేశం




అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి లేవిప్రసాద్ అధ్యక్షతన స్థానిక కాళికాసమేత కమతేశ్వర స్వామి ఆలయంలో సృజన సాహిత్య సమావేశం శనివారం రాత్రి జరిగింది. నిమ్మరాజు నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేశారు. జానపదగేయాలు వైశిష్ట్యము అనే అంశం పైన డా. ఉబ్బా దేవపాలన మంచి ప్రసంగం చేశారు. జానపద సాహిత్యం శిష్ట సాహిత్యానికి మాత ృక లాంటిదని, వేలవేల ఏళ్ళనుండి జానపదుల నోళ్ళల్లో నిలచి విశిష్టతను సంతరించుకున్న సాహిత్యం ఇదని ఆయన అన్నారు. కలుపు పాటలు, ఏతం పాటలు, శ్రమజీవుల పాటలు నన్ను ఆకర్షిస్తాయని దేవపాలన అన్నారు. తిక్కన మహాకవి కలంనుంచి జాలువారిన విరాటపర్వం అడుగడుగునా మహాకవి కథన శిల్పాన్ని, నాటకీయతను ప్రదర్శిస్తుందని షేక్ మస్తాన్ అన్నారు. సృజన సాహిత్య సమావేశంలో అన్నమనేని వెంకట్రావు, కె.అనిలకుమారసూరి, పాటిబండ్ల శ్రీమన్నారాయణ, పాలపర్తి జ్యోతిష్మతి, యనమండ్ర వరలక్ష్మి, ఆర్.వి.రాఘవరావు, గూడా లక్ష్మి రెడ్డి, పొట్టి సత్యనారాయణ, చప్పిడి వీరయ్య, గోవాడ శ్రీకాంత్, పివిఎల్వీ నరసింహారావు, కందికంటి సత్యనారయణ, కొండముది హనుమయ్య, ఆర్ రాఘవ రెడ్డి, ఎన్. శంకర్ రెడ్డి, వారణాసి రఘు రామ శర్మ, ధర్మవరపు శ్రావణ్ కుమార్, ఆర్టిస్ట్ బాలు, బాచిన పూర్ణచంద్రరావు, అళహరి హరిబాబు, మోటుపల్లి రామదాసు,అనంత నాగేశ్వరరావు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## ప్రతిపాటి నవమ్మ కుటుంబాన్ని పరామర్శించిన దేవరకొండ రాము

బాపట్ల మేజర్‌న్యూస్: శనివారం,అమరావతి మందడం గ్రామంలోని ప్రత్తిపాటి స్వగ ృహంలో ప్రత్తిపాటి నవ మ్మ (97) అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో కుటుంబాన్ని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సర్దార్,ఉపాధ్యక్షులు దేవరకొండ రాము పరామర్శించారు.




## ప్రసన్నాంజనేయ స్వామి మండపాల నిర్మాణానికి విరాళం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన ప్రకార మండపాలు మరియు గాలిగోపురాలు నిర్మాణ నిమిత్తం ఒంగోలు వాస్తవ్యులు పుల్లంశెట్టి ఏడుకొండలు ధర్మపత్ని శిరీష కుమార్తె రాజ్యలక్ష్మి ,జైన్ శ్రీలు రూ. 1,00116 చెక్కును పాలక మండలి అధ్యక్షులు చుండూరు మురళీ సుధాకర్‌రావు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మదమంచి తిమ్మనాయుడు కి అందజేసినారు. దాతల కు స్వామి వారి వద్ద పూజా కార్యక్రమం తదనంతరం స్వామివారి పటం ,శేష వస్త్రము, ప్రసాదములు, వేద పండితుల ద్వారా ఆశీర్వచనం అందించారు.

# కొండారెడ్డిపల్లిని సందర్శించిన పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి శ్రీ ఎంవెంకటేశ్వరరావు గారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్ను వసూలు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ప్రతి ఇంటి పన్ను ఆన్‌లైన్ విధానం ద్వారా ముఖ్యగా QR కోడ్ ద్వారా చెల్లించేలా ప్రజలకు అవగాహన కల్పించారు పారదర్శక వసూళ్లతో గ్రామపంచాయతీ ఆదాయ వనరులు పెరుగుతాయి అభివృద్ధి వేగవంతమవుతుంది. ఇంటి పన్ను వసూళ్ల ప్రచారంలో భాగంగా ప్రధాన వీధుల్లో స్టిక్కర్లు అతికించడం ద్వారా ఇంటి పన్ను వసూలు పురోగతి వేగవంతం అవుతాయని అధికారులను ఆదేశించారు శానిటేషన్ పరిశీల క్లాప్ మిత్రులకు సూచనలు తమకు కేటాయించిన ప్రతి ఇంటిని ప్రతిరోజూ తప్పనిసరిగా సందర్శించాలి తడి చెత్త – పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలి వీధులలో గాని రోడ్డు ప్రక్కల గాని ఎక్కడ ఉండకూడదు చెత్త నుండి సంపద తయారీ కేంద్రం లో వర్మీ ప్రాసెసింగ్ చేయాలని ఆదేశించారు పొడి చెత్తను విక్రయించి గ్రామపంచాయతీకి నిధులు జమ చేయాలని ఆదేశించారు గ్రామ శుభ్రత సంబంధిత సూచనలు గ్రామంలో ఎక్కడా చెత్త దిబ్బలు ఉండకుండా చర్యలు తీసుకోవాలి సైడ్ కాలువలను తరచుగా శుభ్రం చేయాలి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:ఎంపీడీవో ఎం రంగ సుబ్బా రాయుడు డిప్యూటీ ఎంపీడీవో కే జయ ప్రకాష్ బాబు పిడిఓ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్‌ఏ ఎన్ఎం అంగడివాని కార్యకర్త మహాలక్ష్మి మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు .



## నూతన వధూవరులను ఆశీర్వదించిన వెన్నకోట

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం మురుకొండపాడు గ్రామానికి చెందిన యామర్తి రత్న ప్రసాద్ సంజీవిని పుత్రిక రక్షిత, హరి వరుణ్ ల వివాహ మహోత్సవంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపిన బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ కర్లపాలెం మండల అధ్యక్షుడు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ బాపట్ల మండల అధ్యక్షుడు దాసరి ఏసుబాబు బాపట్ల టౌన్ నాయకులు కారుమూరి ఆంజనేష్, తిరుమలశెట్టి దయాసాగర్,కంచర్లపల్లి నరేంద్ర, కూచిపూడి దయాసింగ్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# వేటపాలెం మండలంలో రూ.1.70 కోట్ల రోడ్లకు శంకుస్థాపన

వేటపాలెం మేజర్ న్యూస్ : గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా చీరాల నియోజకవర్గంలో ఉపాధి హామీ పథకం కింద రూ.11 కోట్ల అభివృద్ధి పనులకు చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య శ్రీకారం చుట్టారు. ప్రజలకు మౌలిక వసతులు మరింత మెరుగు పడేలా అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని ఆయన తెలిపారు. వేటపాలెం మండలంలోని పాపాయిపాలెం, రామన్నపేట, దేశాయిపేట గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద రూ.1.70 కోట్ల వ్యయంతో నూతన సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ రోడ్ల నిర్మాణంతో గ్రామీణ ప్రాంతాల్లో రాకపోకల సౌకర్యాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కౌతరపు జనార్దన్, వేటపాలెం మండల అధ్యక్షులు సీతారామాంజనేయులు, పాపాయిపాలెం గ్రామ అధ్యక్షులు పులి వెంకటనారాయణ, రామన్నపేట గ్రామ అధ్యక్షులు ఉమ్మిటి శంకర్, దేశాయిపేట గ్రామ అధ్యక్షులు మాచర్ల సాంబశివరావు, గొల్లప్రోలు కృష్ణ, వెంగళ భరత్, శ్రీహరి, పులి హరికృష్ణ బాలచంద్ర, లింగమూర్తి, పలబోలు శ్రీనివాసరావు, కవిత, విజయలక్ష్మి, దుర్గామల్లేశ్వరి, చింతా రామకృష్ణ, మల్లికార్జునరావు, పిక్కి నారాయణ, నియోజ కవర్గ మహిళా అధ్యక్షురాలు లలిత, పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్‌తో పాటు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# గ్రామ, వార్డు సచివాలయాలు భవనాలు పూర్తి చేయాలి: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

పురోగతి లో ఉన్న గ్రామ,వార్డు సచివాలయాలు భవనాలు2026 జనవరి 31 కల్లా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేట్ మినీ వి సి హాల్ నందు గ్రామ,వార్డు సచివాలయ భవనాల నిర్మాణాల పనులు మరియు ఈ కె వై సి, ఏ పి సేవ పేమెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ కు సంబంధించి బాల బాలికలు,టీచర్లు పాఠశాలలకు హాజరు, యం ఈ ఓ లు పాఠశాల తనిఖీ, యం బి యు, మధ్యాహ్నం భోజనం, తల్లికి వందనం, వివిధ అంశాలపై యం పి డి ఓ లు, 1& 2 యం ఈ ఓ లు గ్రామ వార్డు సచివాలయాల అధికారుల తో వీడియో కాన్ఫరేన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కె వై సి,ఏ పి సేవ పేమెంట్ పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. పదవీ విరమణ చేసే చివరి రోజు వరకు కూడా ఉద్యోగ బాధ్యతలు బాధ్యతంగా కష్టపడి నిర్వహించాలన్నారు. టీచర్లు, బాల బాలికలు వంద శాతం పాఠశాలలకు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, మండల విద్యాశాఖ అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను వారానికి రెండు రోజులు తనిఖీ చేయాలన్నారు. రోజు వారీ లక్ష్యాలను ఆ వారంలో నే పూర్తి చేయాలని, అదేవిధంగా తల్లికి వందనం పథకం ఇంకా జిల్లాలో కొందరి రాలేదని, ఏ కారణం చేత తల్లికి వందనం రాలేదని పరిశీలించి తల్లికి వందనం సంబంధించి వంద శాతం పూర్తి చేయాలని ఎంఈఓ లను ఆదేశించారు. వ్యక్తిగత కారణా లవల్ల చేయవలసిన పనుల చేయకుండా పెండింగ్ లో పెట్టితే అలాంటి వారి పై చర్యలు తీసుకోవ దం జరుగు తుందని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ వి సి హాల్ నుండి డియల్ డి ఓ.విజయలక్ష్మి, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్, డిప్యూటీ డి ఈ ఓ లు, పంచాయతీ రాజ్ ఈ.ఈ తదితరులు పాల్గొన్నారు.



# ఈవిఎం గోదాములను భద్రంగా ఉంచాలి: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

ఈవీఎం గోదాములను భద్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి తెలిపారు. ఈవీఎం గోదాముల త్రైమాసిక పరిశీలనలో భాగంగా కలెక్టర్ శనివారం స్థానిక ఈవీఎం గోదాములను పరిశీలించారు. రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో గోదాములను తెరిచి ఈవీఎం యంత్రాలు, వి.వి.పాట్స్ ను ఆయన పరిశీలించారు. గోదాములకు వేసిన తాళాలు , భద్రత, సంబంధిత దస్త్రాలను పరిశీలించారు. ఈవీఎం గోదాముల భద్రతపై ఎప్పటికప్పుడు సీసీ కెమెరాలను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనలను అనుసరించి తనిఖీలు చేయాల్సి ఉందన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం ఉండరాదన్నారు. విధులలో ఉన్న పోలీసుల కొరకు గోదాముకు వెలుపలవైపు గదిని, మరు గుదొడ్లను నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డిఓ పి గ్లోరియా, ఎన్నికల విభాగం, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ పర్యవేక్షకులు షేక్ షఫీ, బిజెపి నాయకులు రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి రవి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు బాలాజీ, వైసిపి నాయకులు మాల్యాద్రి, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






## నూతన రోడ్డుకు పంచాయతీ భవనానికి శంకుస్థాపన

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండల పరిధిలోని ఈస్ట్ పిన్ని పోయిన వారి పాలెం గ్రామంలో ఎన్ఆర్ ఈజీఎస్ పథకం కింద పంచాయితీ నూతన భవనం కు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే. మండల పరిధిలోని ముత్తాయిపాలెం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రోడ్డుకు శనివారం శంకుస్థాపన కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తో కలిసి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మొక్క మాల సాంబశివరావు నరసింహారావు మునేశ్వరరావు తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కొండయ్యను కలిసిన నూతన కమిషనర్

చేరాల, మేజర్‌న్యూస్: చీరాల మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన డానియేలు జోసఫ్ శనివారం శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్యను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ను అందజేశారు. ఈ సమావేశంలో, పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు మరియు ఇతర సంబంధిత అంశాలపై కమిషనర్‌కి ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

# కూతురు జన్మదినాన్ని సేవగా మలిచిన ఎమ్మెల్యే ఉగ్ర

పి.సి.పల్లి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆయన కుమార్తె డాక్టర్ ముక్కు ఊహశ్రీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పామూరులో భక్తిశ్రద్ధలతో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలో వెలసి ఉన్న అయ్యప్పస్వామి దేవస్థానంలో స్వాములకు, భక్తులకు ప్రత్యేకంగా భిక్ష అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కుటుంబ వేడుకను సేవా కార్యక్రమంగా మలిచి సమాజానికి అర్థవంతమైన సందేశం అందించారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, పట్టణ టిడిపి అధ్యక్షుడు సయ్యద్ అమీర్‌బాబు, షేక్. ఖాజా రంతుళ్ళ, నోస్సం నాగేంద్ర చారి, మెంట నరసింహారావు, నీరుకట్టు రసూల్, ఓరుగంటి సుబ్బమ్మ, తడికమల్ల సుబ్బారావు, మాలపటి వెంకటేశ్వరరెడ్డి, కావేటి సుబ్బయ్య, గుత్తి రాజా, పసుపులేటి నారాయణ, మండ్ల రమణయ్య, బత్తుల నాగేశ్వరరావు, ఇండ్ల నరసింహారావు, ముప్పసాని రాఘవ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పంపిణీ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పూరిమెట్ల గ్రామ హైస్కూల్ నందు పూరిమెట్లకు చెందిన బొగ్గవరపు శ్రీనివాసరావు (జయంత్) సహకారంతో 33 మంది టెన్త్ క్లాస్ విద్యార్థులుకు వి.జి.ఎస్ ఆల్ ఇన్ వన్ మెటీరియల్స్ అందజేశారు. బొగ్గవరపు శ్రీనివాస్ (జయంత్) ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హైకోర్ట్ అడ్వొకేట్ మునగా వెంకట సాయి కుమార్ పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మార్చిలో జరిగే పబ్లిక్ పరీక్షకు సన్నద్ధం విధా నంను తెలియచేశారు. పదవ తరగతిలో ఫస్ట్ ర్యాంక్ సాధి ంచిన విద్యార్థికి 10 వేల రూపాయలు అందచేయనున్నట్లు సాయి కుమార్ తెలిపారు. కార్యక్రమలో హైస్కూల్ హెడ్ మాస్టర్ కె.శ్రీరంగనాయకులు, ఉపాధ్యాయులు శ్రీనివాస రావు, వీరాంజనేయుల, ప్రవీణ, రామలక్ష్మి పాల్గొన్నారు.




# యోగా అభ్యాసనం ద్వారా ఆరోగ్యకరమైన సమాజం: ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజలందరూ యోగాస నాలు వేసి, ఆరోగ్యంగా జీవించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ సూచించారు బాపట్ల మండలం జిల్లెళ్ళమూడి గ్రామం విశ్వజననీ పరిషత్ ప్రాంగణంలో జాతీయ యోగాసనాల ఛాంపియన్షిప్ పోటీలను శనివారం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి, బాపట్ల శాసన సభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ .అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో జాతీయ యోగా పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు 16 సంవత్సరాల నుంచి యోగాసనాలు వేసి ఆరోగ్యంగా ఉంటున్నానని తెలిపారు. యోగాసనాలు వేయడం వల్ల క్రికెట్ లో కీపర్ గా అత్యంత కష్టమైన క్యాచ్ లు సులువుగా పెడతానని తెలిపారు 26 రాష్ట్రాల నుంచి వచ్చిన 700 మంది క్రీడాకారులు, కోచ్ లను అభినందించారు.




# పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎస్పీ ఉమామహేశ్వర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు జాతీయ రహదారులపై 9 రోడ్ సేఫ్టీ స్పెషల్ స్క్వాడ్లను ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం జిల్లా ఎస్పీ గారు చీరాల రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. గ్రామ సచివాలయ మహిళా పోలీసులతో ప్రత్యేకంగా సమావేశమై వారు నిర్వహిస్తున్న విధుల గురించి ఆరా తీశారు. మహిళా పోలీసులు తమ గ్రామ సచివాలయాల పరిధిలో జరుగుతున్న చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాల గురించి సమాచారం తెలుసుకొని సంబంధిత స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీరాల డీఎస్పీ ఎం.డి. మోయిన్, ఎస్‌బీ సీఐ జి.నారాయణ, చీరాల రూరల్ సర్కిల్ సీఐ పి.శేషగిరి, ఎస్ఐ చంద్రశేఖర్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, గ్రామ సచివాలయ మహిళా పోలీసులు పాల్గొన్నారు.



# వాడివేడిగా మండల సర్వసభ్య సమావేశం



కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండల పరిషత్ కార్యాలయం నందు శనివారం ఎంపీపీ నీరుకట్టు వాసు బాబు అధ్యక్షన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా ఎంపీపీ వాసు బాబు సభను ప్రారంభించారు. అధికారంలో ఎవరు ఉన్నా ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు ప్రజాప్రతినిధులు పని చేయాల్సి ఉం టుందని వాసుబాబు అన్నారు. జడ్పిటిసి యార్లగడ్డ రజిని మాట్లాడుతూ ప్రస్తుత అధికారులు ఎవరో ఎవరు ఏ ఏ శాఖలో ఉన్నారు ప్రజాప్రతినిధులకు పూర్తి సమాచారం ఉండటం లేదని ప్రజల సమస్యల మీద ఏ అధికారి ఏ శాఖలో ఉన్నాడో కనీస సమా చారం కూడా ఉండడం లేదని అన్నారు. కోఆప్షన్ సభ్యుడు అహ్మద్ మాట్లాడుతూ ఎంపీటీసీలుకు రెండు సంవత్సరాలు నుండి కనీస గౌరవ వేతనం ఇవ్వడం లేదని నిధులు లేకుండా సర్వసభ్య సమావేశం నిర్వహించడం ఎందుకని దగ్గుబాడు గ్రామంలో ఏ శాఖకు పర్మినెంట్ అధికారులు లేరని రైతులు పండించిన పంటలకు కనీస గిట్టుబాటు ధర లేక అల్లాడిపోతున్నారని కానీ జీఎస్టీ తగ్గిచామని చెబుతున్న ప్రభుత్వం ఎరువులపై18% జీఎస్టీ విధిస్తుందన్నారు. వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు పూర్తిస్థాయిలో జరగడం లేదని వందరోజుల పని దినాలు కల్పించవలసి ఉండగా కేవలం 40 రోజులు పని దినాలే కనిపిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు సర్పంచలు ఎంపీడీవో నేతాజీ, డిప్యూటీ ఎంపీడీవో రామ్మోహన్రావు ఏపీఎం మోహన్ రావు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బీసీ యూత్ ప్రెసిడెంట్‌గా పరిశ సాయివినయ్



వేటపాలెం, మేజర్‌న్యూస్: ఏపీ స్టేట్ బీసీ అసోసియేషన్ యూత్ ప్రెసిడెంట్‌గా పరిశ సాయి వినయ్ నియమితులైన సందర్భంగా వేటపాలెం మండల జనసేన పార్టీ నాయకులు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బీసీ యువత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, రాష్ట్ర స్థాయిలో బీసీ వర్గాల హక్కుల సాధనకు పరిశ సాయి వినయ్ మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బీసీ యువతకు ఆయన నియామకం ఎంతో ప్రోత్సాహకరమని, యువత అభ్యున్నతికి దోహదపడే కార్యక్రమాలు చేపడతారని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం మండలానికి చెందిన జనసేన పార్టీ నాయకులు, చీరాల నియోజకవర్గానికి చెందిన జనసేన కార్యకర్తలు పాల్గొని పరిశ సాయి వినయ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.





## సిఐటియు అఖిల భారత మహాసభలు జయప్రదం చేయండి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు జయప్రదం చేయాలని ఈరోజు గిద్దలూరు పట్టణంలోని పలు కార్మిక అడ్డాల దగ్గర జీవు జాతాతో ప్రచారం చేయడం జరిగింది. ఈ జాతాలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ పాల్గొని మాట్లాడుతూ కార్మికులు హక్కుల సాధనకు కార్మిక వర్గం ఐక్యం కావాలని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోట్లగా అమలు చేయడాన్ని వ్యతిరేకిం చాలని అన్నారు. ఈనెల 31వ తేదీ నుంచి జనవరి 4 వరకు జరుగు సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. జనవరి 4వ తేదీ విశాఖపట్నంలో జరిగే భారీ బహిరంగ సభ ర్యాలీలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి టి ఆవులయ్య, ఆర్ మాలకొండయ్య మండల కన్వీనర్ బి నర్సింహులు, సిఐటియు నాయకులు జి ఆనంద్ రావు, మురళి, పి రవి, తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత మహాసభలకు తరలిరండి



బాపట్ల, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా కార్పొరేట్లకు కొమ్ము కాసి కార్మిక ఉద్యమాలను అణిచివేస్తున్నాయని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్ అన్నారు. జనవరి 4న విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలను పురస్కరించుకొని శనివారం సిఐటియు ఆధ్వర్యంలో ప్రచార జాత కార్యక్రమాన్ని బాప ట్లలో ప్రారంభించారు ఈ ప్రచార జాత బాపట్ల జిల్లా లోని మండల కేంద్రాల మీదగా సాగు తుంది. ఈ సందర్భంగా మజుందార్ మా ట్లాడు తూ కార్మికుల ఏ ఒక్క సమస్యను సైతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరిం చకుండా కార్మికు లను తీవ్ర ఇబ్బందులకు గురిచే స్తున్నాయ న్నారు. ధరల పెరుగుదల ఆకాశాన్ని అంటుతు న్నాయి. జీతాలు పాతళంలో ఉన్నాయి. మరోవైపున అదానీ, అంబానీ కార్పొరేట్ల ఆస్తులు వంద రెట్లు అమాంతంగా పెరుగుతున్నాయి. అసమానతలు, పేదరికం ఎన్నడూ లేని స్థాయికి చేరిఃదన్నారు. 5 రోజులపాటు జరిగే అఖిల భార త మహాసభల చర్చించిన విషయాలను 2026 జనవరి 4న బహిరంగ సభ ద్వారా దేశ వ్యాప్తం గా కార్మిక వర్గానికి పిలుపు ఇవ్వనుందన్నారు. సిఐటియు కే శరత్, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, రామకృష్ణ, బ్రహ్మం, నాగరాజు, అంజి పాల్గొన్నారు.

## సిఐటియు అఖిలభారత మహాసభల్లో పాల్గొనాలి

నగరం, మేజర్‌న్యూస్: 2026వ సంవత్సరం జనవరి 4వ తేదీ వరకు నిర్వహించే సిఐటియు 18వ అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాల ంటూ మండల కేంద్రమైన నగరం వచ్చిన సిఐటియు జాత బృందానికి స్థానిక కార్మిక వర్గం స్వాగతం పలికారు. శనివారం స్థానిక మెయిన్ సెంట ర్లో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. మజుందార్ మాట్లాడుతూ జాతీయ మహాసభల్లో కార్మికులంతా పాల్గొనాలని, కార్మికులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, స్కీమ్ వర్కర్లు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రచార జాతాలో సిఐటియు జిల్లా కోశాధికారి సిహెచ్ మణిలాల్, అంగన్ వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు కె. రత్నకుమారి, ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కమిటీ సభ్యు రాలు డి. సునంద, ముఠా యూనియన్ అధ్యక్షుడు గాలి మరి య టదాసు, భవన నిర్మాణ కార్మిక సంఘ అధ్యక్షుడు ఎం. చంద్రరావు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన



కొల్లూరు, మేజర్‌న్యూస్: బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలపై తల్లుల కు అవగాహన సదస్సులు నిర్వహి స్తున్నట్లు కొల్లూరు సెక్టార్ సూపర్వైజర్ రజని అన్నారు. శనివారం కొల్లూరు 1వ అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహాల నివారణ, ముస్తాబు, ఈసీసీఈడే కార్యక్ర మాలను అంగన్వాడీ కార్యకర్తలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రజని మాట్లాడుతూ చిన్నతనంలోనే బాలికలకు వివాహాలు జరిపిస్తే వారి మానసిక ఎదుగుదల దెబ్బతింటుందన్నారు. చిన్న వయసులోనే గర్భాధారణ తల్లి బిడ్డలకు ప్రమాదకరమన్నారు. తక్కువ బరువుతో శిశు జననం పౌష్టికాహార లోపం రక్తహీనత వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్న పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా ముస్తాబు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సిసిఈ డే కార్యక్రమంలోభాగంగా అంకెలతో ఆటలు, అంకెలతో కూడిన అభినయ గేయాలను చెప్పించడం మార్కెట్లో కూరగాయలు కొంటు న్నట్లు తదితర అంశాలపై పిల్లలు చేసిన కార్యక్ర మాలు తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకు న్నాయి. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. అంగ న్వాడీ కార్యకర్త వనజ, తల్లులు పాల్గొన్నారు.



## డ్రగ్స్, ఆల్కాహాలుతో ప్రాణాలకు ముప్పు

నగరం, మేజర్‌న్యూస్: డ్రగ్స్, ఆల్కాహాలు సేవించటం ప్రాణాలను ము ప్పు వాటిల్లుతుందని స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ మార్టూరి శ్రీరామ్‌ప్రసాద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని న్యూ అంబేడ్కర్ నగర్ పంచాయితీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు మద్యంపై ప్రజలకు అవగా హన కల్పిస్తూ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగం, వాటివల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, రవాణా లాంటి సమాచారం తెలిసిన వారు కంట్రోల్ రూం నెం. 14405 లేక స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్ నెం. 9490455599లకు సమాచారం ఇవ్వాలని, అలాంటి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. సమావేశంలో గ్రామ సర్పంచ్ కర్రా కిషోర్, సచివాలయ, ఎక్సైజ్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఆర్డీవో సమావేశం

చీరాల, మేజర్‌న్యూస్: ఈరోజు చీరాల ఎమ్మార్వో ఆఫీసులో రాజకీయ పార్టీ ప్రతినిధులతో చీరాల ఆర్టీవో శ్రీ చంద్ర శేఖర నాయుడు సమావేశం ఏర్పాటు చేశారు ఆర్డీవో మాట్లాడుతూ ఇప్పటివరకు ఎన్ని కొత్త ఓట్లు నమోదు అయ్యాయి, ఎన్ని చనిపోయిన వారి ఓట్లు తొలగించారు కొత్తగా పోలింగ్ బూత్ ల ఏర్పాటు విషయమై,, అలాగే వారి వారి పోలింగ్ బూత్ ఏజెంట్లను నియమించి వారి పేర్లు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో చీరాల ఎమ్మార్వో గోపికృష్ణ గారు ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శ గూడూరు శివరాం ప్రసాద్ తెలుగుదేశం పార్టీనుండి కీర్తి ప్రసాద్, సిపిఎం పార్టీ నుండి ఎన్ బాబురావు, భారతీయ జనతా పార్టీ నుండీ పింజల భరణి రావు, బీఎస్పీ పార్టీ నుండి భగత్ సింగ్, మరియు ఎమ్మార్వో, ఆర్డీవో సిబ్బంది పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో 459వ రక్తదానం



అద్దంకి, మేజర్‌న్యూస్: రక్త హీనతతో బాధ పడుచున్న నర్రావారి పాలెం నివాసి నర్రా సాంబశివరావు (48) కి అత్యవసర ముగా బి పాజిటివ్ రక్తం ఎక్కించ వలసినదిగా వైద్యులు చూశించారు. ఆ మేరకు రోటరీక్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో, రోటరీ బ్లడ్ బ్యాంకు డైరెక్టర్, సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవ స్థానం ఛైర్మెన్ చుండూరి మురళీ సుధాకరరావు తిమ్మాయపాలెం కు చెందిన చాగంటి శివప్ర సాద్ ను ప్రోత్సహించి రక్తదానం చేయించారు. ఇది రోటరీ ఆధ్వర్యంలో జరిగిన 459 వ రక్త దానం. ఈ కార్యక్రమంలో రోటరీ సెక్రటరీ అల హరి హరి ప్రసాద్, పూర్వ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, గూడా లక్ష్మీరెడ్డి, మలాది శ్రీనివాస రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్తదాతను అలహరి హరి ప్రసాదు అభినందించారు.



## ఉపాధి హామీ చట్ట మార్పులకు సమావేశం

చీరాల, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంలో తీసుకుంటున్న మార్పులను వ్యతిరేకిస్తూ సిపిఎం చీరాల ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక సీనియర్ సిటిజెన్స్ ఆఫీస్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సిపిఎం చీరాల ప్రాంతీయ కమిటీ కార్యదర్శి ఎన్. బాబురావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు కేంద్రం నిధుల్లో కోత, పని హక్కుల పరిమితి, రాష్ట్రాలపై భారం పెరగడం వంటి సమస్యలను వ్యతిరేకించారు. గోసాల ఆశీర్వదం, చుండూ రు వాసు, ఊటుకూరు వెంకటేశ్వర్లు, బత్తుల శ్యామ్యూల్, దాసరి ఇమ్మాని యెల్, శీలం వెంకటేశ్వర్లు, సవనం శామ్యూల్, ఐ.వి. ప్రసాద్ పాల్గొన్నారు

## భూముల రీసర్వేపై గ్రామ సభ



వేటపాలెం మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం కొత్తపేట గ్రామంలో భూముల రీ సర్వేకు సంబం ధించి గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామసభకు రైతులు పెద్ద సంఖ్యలో హాజరై తమ భూ సమస్య లను పరిష్కరించాలని కోరుతూ రెవెన్యూ అధికారులకు అర్జీలు అందజేశారు. ఈ సందర్భం గా ఎమ్మార్వో గీతారాణి మాట్లాడుతూ, ఎన్నాళ్లుగా పరిష్కారం కాని భూ సమస్యలను పరి ష్కరించడమే లక్ష్యంగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతుల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలించి నిబం ధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓలు, సర్వేయర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం వేళ మద్యం విక్రయాల సమయాన్ని సవరించాలి




ఒంగోలు, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరం సందర్భంగా మద్యం అమ్మకాలు విపరీతంగా జరుగుతున్నాయి అనేది గత అనుభవాలు తెలియ జేస్తున్నాయనీ, సమయం సవరించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా కమిటీ సమావేశం స్థానిక ఎల్బీజీ భవన్‌లో శనివారం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు ఎస్ డి షమ్మీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ నూతన డిసెంబరు 30,31, జనవరి 1,న మద్యం షాపులను 7 గంటలకే మూసి వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు యస్. మాలతి, జి ఆదిలక్ష్మి, కె. రాజేశ్వరి, బి. రంగమ్మ, కే. బుజ్జి, ఎస్కె మస్తానమ్మ, జి. అరుణ పాల్గొన్నారు.



## ఎరువులు దుకాణాలు తనిఖీ

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎరువులు దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా ఎస్ఎల్ ఆగ్రో క్లినిక్, శ్రీ వెంకట ధనలక్ష్మి ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ రెండు దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువులు దుకాణాలలో ఉన్న స్టాకు, బిల్‌బుక్స్, స్టాక్ రిజిస్టర్ ఇన్వాయిస్, ఓ ఫామ్‌లను పరిశీలించారు. సరైన పత్రాలు లేని ఎస్ఎల్ ఆగ్రో క్లినిక్ నందు పొటాష్ 3.35 టన్నుల, ధర రూ.1,14,570లు విలువ గల ఎరువుల అమ్మకం నిలుపుదల చేశారు. ఈ తనిఖీలలో సహాయ వ్యవసాయ సంచాలకులు షేక్ జైనులాబ్దీన్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఇసిసిఇ కార్యక్రమం




సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆనికాళ్ళపల్లె అంగన్వాడీ కేంద్రంలో శనివారం ఇసిసిఇ(పిల్లల విద్యపై ప్రత్యేశ్రద్ధ)కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా పిల్లలకు బొమ్మలతో కూడిన సులభతరమైన విద్య ను భోదించేలా ఆట వస్తువులు ఉపయోగించి పిల్లలకు అర్థమయ్యేలా వివరిం చారు. అదేవిధంగా పిల్లలు ముస్తాబు అవటానికి అవసరమైన వస్తువులు చూపించి వాడేవిధానాన్ని అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు ప్రాథమిక పాఠ శాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, అంగన్వాడీ టీచర్ షహనాజ్ వివరి ంచారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిషేధంపై అవగాహన




కనిగిరి, మేజర్‌న్యూస్:బాల్య వివాహాల నిర్మూలనకు వంద రోజుల జాతీయ ప్రచారంలో భాగంగా కనిగిరి పట్టణంలోని పిఎంశ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జడ్జి బి రూపశ్రీ నేతృత్వంలో మండల న్యాయ సేవాధికార సంస్థ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ ,పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు మాట్లాడుతూ పిల్లలపై ఎటువంటి దాడులు జరిగినా,బాల్య వివాహాలు కుదురుతున్నాయని ముందస్తు సమాచారం తెలిసిన చైల్డ్ లైన్ నంబర్ 1098,పోలీస్ 100,112,న్యాయ సేవాధికార సంస్థ 15100 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించా లన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు నాగపద్మజారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్‌కు ఆర్వో ప్లాంట్ బహూకరణ

కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని పెట్లూరు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు ఆర్వో ప్లాంట్ దాతలు బహూకరించారు. హైదరాబాదుకు చెందిన ఆవదారి రాధాకృష్ణ దాదాపు రూ.40వేల విలువైన ఆర్వో ప్లాంట్‌ను పాఠశాల అందించగా ఆయా ప్లాంట్స్‌ను గ్రామ పెద్దలు కె.లక్ష్మీనారాయణ, ప్రధానోపాధ్యాయులు శామ్యూల్ చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. వాటర్ ప్లాంట్‌ను బహూకరించినందుకు దాతను మండల విద్యాశాఖ అధికారి సురేఖ ఎంఈఓ-2 రామారావు, విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు. విద్యార్థులు పాఠశాల సిబ్బంది, ఆర్ఓ ప్లాంట్ దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఛలో విశాఖ సిఐటియు సభను విజయవంతం చేయండి




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేములపాడులో జిల్లా సీఐ టు ప్రచార జాతకమిటీ పిలుపు సిఐటియు జాతీయ మహాసభలకు ఆంధ్రప్రదేశ్ వేదికగా మారటం రాష్ట్ర కార్మిక వర్గానికి గర్వకారణం అని అఖిలభారత సిఐటియు మహాసభలు కార్పొరేట్ విధానాలకు ప్రత్యామ్నాయ విధానాలను రూపొందించబోతున్న దని, కార్మిక వర్గ అనుకూల విధానాలను అమలు చేయించడానికి పాలకవర్గంపై ఒత్తిడి పెంచేందుకు సమర శంఖారావం పూరించాలని సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రచార జాత రెండు రోజులు పాటు కొనసాగుతూ శనివారం హనుమంతుని పాడు మండల వేములపాడురావటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సీఐటీయూ కార్యదర్శి రాయల మాలకొండయ్య ప్రచార జాతలో మాట్లాడుతూ స్వాతంత్రానంతరము కార్మికవర్గం ఎన్నడూ లేనంతగా తీవ్రమైన కష్టాలు నేడు ఎదుర్కొంటున్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా కార్పొరేట్లకు కొమ్ము కాసి కార్మిక ఉద్యమాలను అణచి వేస్తున్నాయని,సర్వసంపదలు సృష్టిస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని వారన్నారు. కార్మిక, ఉద్యోగ, రైతులు ప్రజలను ఐక్యం చేసి విశాఖలో జరిగే బహిరంగ సభలో చర్చించి భవిష్యత్తు ప్రణాళిక చేపడుతున్నాయి వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, సిగినము తిరుపతయ్య, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ వినండి.. వినేలా ప్రోత్సహించండి

**బీజేపీ నేత డాక్టర్ ఏలూరి**

మార్కాపురం, మేజర్ న్యూస్: ప్రతి నెల చివరి ఆదివారం ఉదయం 11గంటలకు ప్రారంభం కానున్న మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తప్పకుండా వీక్షించాలని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలతో నేరుగా మాట్లాడే ఈ కార్యక్రమం దేశ అభివృద్ధి, జాతీయ భావజాలం, సమాజ నిర్మాణంపై స్పష్టమైన దిశానిర్దేశం చేస్తుందని ఆయన తెలిపారు. మన్ కీ బాత్ ద్వారా ఆత్మనిర్భర్ భారత్, స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, వోకల్ ఫర్ లోకల్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల జీవితాల్లో తెచ్చిన సానుకూల మార్పులను ప్రధాని గతంలో వివరించారని డాక్టర్ ఏలూరి గుర్తుచేశారు. ఈ కార్యక్రమాన్ని వినడమే కాకుండా కుటుంబ సభ్యులు, సన్నిహితులు, యువత కూడా కలిసి వినేలా ప్రోత్సహించాలని డాక్టర్ ఏలూరి కోరారు. మన్ కీ బాత్ ప్రతి భారతీ యునిలో దేశభక్తి, బాధ్యతాయుతను పెంపొం దిస్తుందని, దేశ అభివృద్ధిలో భాగస్వాములుగా మారేందుకు దోహదపడుతుందని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి ఏలూరి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు.

## మాజీ జెడ్పీటిసి గోవిందుపై దాడి కేసులో నిందితుడ్ని అరెస్టు చేయాలి

**బాధితులతో కలసి ఒంగోలు డీఎస్పీకి నీలం ఫిర్యాదు**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : టిడిపిలో అగ్రకుల భూస్వాము లకు తరతమ భేదం లేదని, పార్టీలోని మాలలపైనే దాడుల కు, కులదూషణకు తెగబ డ్డారని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం దళిత హక్కుల పరిరక్షణ సమితి కార్యాలయం వద్ద జరిగిన మీడియా సమావేశంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ టిడిపిలోనే ఉన్న వివరం గోవిందుపై దాడి చేసిన నిందితున్ని ఇంతవరకు అరెస్టు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. అనంతరం నీలం నాగేంద్రరావు బాధితులైన వివరం గోవిందు, మేడికొండ మురళి మరియు వారి బంధువులు, అనుచరులతో కలిసి డీఎస్పీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ ఉన్న డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు, నాగులుప్పలపాడు ఎస్సై రజియా సుల్తానాతో మాట్లాడారు. ఈదర విష్ణువర్ధన్ చౌదరి కేసులో ల్యాండ్ గ్రాబింగ్ సెక్షన్ వేయాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దూళ్ళ అప్పారావు, పలతోటి ఆంజనేయులు, కాటుకూరి దేవిడ్, కందుల కృష్ణబాబు, పత్ర బంగారం తదితరులు పాల్గొన్నారు.

## స్వామిత్వ సర్వే వేగవంతం చేయాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: స్వామిత్వ సర్వే కార్యక్రమం వేగవంతం చేయాలని డిఎల్డిఓ కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని అందరూ మండల, అర్బన్ జిఎస్డబ్ల్యు ఎస్.అధికారులు, డిప్యూటీ ఎంపిడిఓలతో గ్రామ సచివాలయ పరిధిలో జరుగు కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలు, కార్యక్రమాలు వేగవంతంగా చేయాలన్నారు. ఇంటి పన్నులు వసూళ్ళు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓలు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొని వ్యక్తి దుర్మరణం




బల్లికురవ, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా సాతులూరు సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో బల్లికురవ గ్రామానికి చెందిన పావులూరి కిషోర్ బాబు(38) దుర్మ రణం చెందాడు. కిషోర్ బాబు ఓ ప్రము ఖ కొరియర్ సంస్థలు విధులు నిర్వ హిస్తూ తన భార్యతో కలిసి నరస రావుపేటలో నివాసం ఉంటున్నాడు. విధి నిర్వహణలో భాగంగా శనివారం పనులు ముగించుకొని నరసరావుపేటకు చేరే క్రమంలో సాతులూరు సమీపంలో పిడుగురాళ్లకు చెందిన కారు వేగంగా కిషోర్ బాబు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో రహదారిపై పడిపోయి తలపగలడంతో సంఘటన స్థలంలోని కిషోర్ మరణించాడు. మృతునికి భార్య, వృద్ధులైన తల్లిదండ్రులు ఉన్నారు. కిషోర్ మరణంతో బల్లికురవలో విషాదఛాయలు అలుముకున్నాయి.



## బాల్య వివాహ ముక్తభారత్‌పై అవగాహన

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో బాల్య వివాహముక్త భారత్‌పై అవగాహన కార్యక్ర మాన్ని ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంతకుమారి అధ్యక్షత వహించారు. అనంతరం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీడీవో ఎస్.సత్యం, ఎస్సై జె.నాగరాజులు ప్రభుత్వం బాల్య వివాహముక్త భారత్ అనే కార్యక్రమంతో చిన్నారి బాలికలను సరైన వయసు రాకుండానే పెళ్లిళ్లు చేసి బలి చేస్తున్న పరిస్థితి నుంచి విముక్తి కలిగించడానికి ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని దీని ద్వారానైనా బాల్యవివాహాలను నిర్మూలించడం ప్రభుత్వ చేయమని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశ్వర్లు, హెడ్మాస్టర్ శివ నాగేశ్వరరావు, పాఠశాల సిబ్బంది, మహిళా పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్తు షాక్‌తో ట్రాక్టర్ డ్రైవర్ మృతి



- విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమే కారణముంటున్న బాధితులు
- రెండున్నర గంటల పాటు రాస్తారోకో
- నిలిచిపోయిన వాహనాలు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం వేమూరులో చోటుచేసుకుంది. దీంతో ఆగ్రహించిన బాధిత కుటుంబాలు స్థానిక తహసీల్దారు కార్యాలయం ముందు రోడ్డుపై బైఠాయించి అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రయాణం బలైందని ఆందోళనకు దిగారు. దాదాపు రెండున్నర గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. సేకరించిన వివరాల ప్రకారం వేమూరు గ్రామం బేతేలు పురానికి చెందిన అట్లూరి సునీల్(22)ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ట్రాక్టర్‌పై పొలానికి యూరియా వేసుకెళ్లి యూరియా కట్టలు దింపుతుండగా కిందకి వేలాడుతున్న విద్యుత్తు లైన్లు అతని తాకటంతో సునీల్ అక్కడికక్కడే మృతి చెందాడు. కట్టలు దించుతున్న మరో మహిళకు గాయాలయ్యాయి, వెంటనే వేమూరు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్లగా సునీల్ మృతి చెందినట్లు వైద్యాధికారులు నిర్ధారించారు. దీంతో ఆగ్రహించిన బేతేలు పురం గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిండు ప్రాణం బలైందంటూ ఎమ్మార్వో కార్యాలయం రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. మృతుడు సునీల్ భార్య నిండు గర్భిణీ ఆమెను రోడ్డుపై కూర్చోపెట్టి బేతేలు పురం వాసులు ఆందోళన చేపట్టారు, విషయం తెలుసుకున్న వేమూరు ఎస్సై శ్రీనివాసరావు, ఆందోళనకారులతో మాట్లాడి సముదాయించే ప్రయత్నం చేశారు. విద్యుత్ శాఖ అధికారులు రావాలంటూ బేతేలపురం వాసులు పట్టు పట్టారు. గతంలో రెండుసార్లు విద్యుత్తు లైను కిందకి వేలాడుతున్నాయని ప్రమాదభరీతంగా మారాయని ఫిర్యాదులు చేసిన ద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోలేదని బాధితులు ఆగ్రహించారు, ఈ నేపథ్యంలో ఎస్ఐ శ్రీనివాసరావు స్థానిక విద్యుత్ శాఖ ఏఈ ని పిలిపించి మాట్లాడించారు. ప్రభుత్వ పరంగా ఐదు లక్షల పరిహారం అందిస్తామని హామీ ఇవ్వగా అందుకు అంగీకరించని బాధిత కుటుంబాలు ఆందోళన విరమించేందుకు నిరాకరించారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి రామాంజనేయులు సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడి డిపార్ట్మెంట్ పరంగా మరి కొంత ఆర్థిక సహాయం చేయించే విధంగా చూస్తామని హామీ ఇవ్వడంతో రెండున్నర గంటల తర్వాత బాధితులు ఆందోళన విరమించారు. రెండున్నర గంటల పాటు రాస్తారోకో కారణంగా తెనాలి, కొల్లూరు రహదారిపై వాహనాలు బారులు తీరాయి దీంతో ప్రయాణికులు అనేక ఇక్కట్లకు గురయ్యారు. అనంతరం ఎస్సై శ్రీనివాసరావు మృ తదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యాలకు తరలించడం జరుగుతుందని వివరించారు.



## శ్రీ వేణుగోపాలస్వామికి ధనుర్మాస పూజలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా సమరసత నగర సంకీర్తన సంఘం ఆధ్వర్యంలో భట్టిప్రోలు మండలంలోని ఐలవరంలో కొలువుదీరిన శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నుండి ధనుర్మాస నగర సంకీర్తన కార్యక్రమాలు శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆలయ ప్రధాన అర్చకుడు దీవి రఘునాథ చక్రవర్తి ప్రభాత సేవ తిరుప్పావై గోత్రనామ పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథ చక్రవర్తి మాట్లాడుతూ ఐలవరం గ్రామం సంక్షేమం కోసం అనాదిగా శ్రీ వేణుగోపాల స్వామి వారిని ఆరాధిస్తున్నట్లు తెలిపారు. స్వామి వారిని కీర్తిస్తూ ఐలవరంలో మేలుకొలుపు నగర సంకీర్తనలు చేస్తున్నామని ఆయన చెప్పారు. ధనుర్మాసంలో ఉదయాన్నే శ్రీ వేణుగోపాల స్వామి వారిని దర్శించి కీర్తించటం వలన భక్తులకు పుణ్యం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమ శంకరరావు ,కొసనం భాస్కర వెంకటరమణ,జొన్నాదుల సాంబశివరావు, గుద్దంటి జగన్మోహన్ రావు, వామనపల్లి కోటేశ్వరరావు, కొడాలి నరసింహారావు,జొన్నాదుల సూర్యావతి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## గొనసపూడిలో సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండలంలో పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా గొనసపూడి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రొత్తగా మంజూరైన సచివాలయం నుంచి గ్రామ చెరువు వరకు, అలాగే గ్రామ చప్టా నుంచి కొమ్మమూరు కాలువ వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివ ృద్ధికి ఈ రోడ్లు దోహదపడనున్నాయని వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు పోద వీరయ్య, ఎంపీడీఓ కె.ధనలక్ష్మి, పీఆర్ ఏఈ డి.దాసు, ఏపీఓ జె.లక్ష్మీదేవి, విక్రమ్ వెంకటరావు, మాందాటి వెంకట్రావు, దావులూరి రమేష్, పరిటాల హనుమంతరావు, పోద హనుమంతు రావు, మెడ బలిమి చిట్టిబాబు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## శక్తి టీం అవగాహన

వేటపాలెం, మేజర్‌న్యూస్ : బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, చీరాల సబ్ డివిజన్ డిఎస్పీ మోయిన్ ఆధ్వర్యంలో చీరాల శక్తి టీం విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో శక్తి టీం లేడీ కానిస్టేబుల్స్ సిహెచ్ సునీత, బి. ధనలక్ష్మి లు వేటపాలెం మండలంలోని సర్వోదయ కాలనీ లో ఉన్న జీడిపప్పు ఫ్యాక్టరీలు, జీడీ బట్టీలను సందర్శించి అక్కడ పనిచేస్తున్న మహిళలు, పురుషులకు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో జరుగుతున్న దొంగతనాలు, నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే భయ పడకుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు శక్తి టీం నిర్వహించిన కార్యక్రమం కార్మికు ల్లో భద్రతా స్పృహను పెంపొందించిందని స్థానికులు తెలిపారు.

## ప్రత్తిపాటి నవమ్మ కుటుంబాన్ని పరామర్శించిన వరకొండ రాము

బాపట్ల రూరల్ మేజర్‌న్యూస్ : శనివారం,అమరావతి మందడం గ్రామంలోని ప్రత్తిపాటి స్వగ ృహంలో ప్రత్తిపాటి నవమ్మ (97) అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో కుటుంబాన్ని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సర్దార్,ఉపాధ్యక్షులు దేవరకొండ రాము పరామర్శించారు. అ కుటుంబానికి సానుభూతి తెలియజేసారు. ఈ సందర్భంగా దేవరకొండ రాము మాట్లాడుతూ ఈ విషాద సమయంలో కుటుంబానికి ధైర్యం మరియు బలాన్ని ఇవ్వాలని, అందరికీ మంచి ఆరోగ్యం, శాంతి మరియు మన్ననలను దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఆయన మాట్లాడుతూ, ఇలాంటి కష్టం ఎదుర్కొనే సమయంలో మనం పరస్పరంగా ఒకరినొకరు ఆదుకోవడం అత్యంత అవసరం అని తెలిపారు.

## జనవరి 2 నుంచి రైతుల భూములు రీసర్వే





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా నాలుగో విడత రీసర్వేకు సంబంధించి శనివారం వెల్లటూరు గ్రామంలో గ్రామసభ, ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ ఆధ్వర్యంలో సర్పంచ్ రవి అధ్యక్షతన గ్రామ పెద్దలు,రైతులు,గ్రామ ప్రజల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగాతహశీల్దార్ మేకా శ్రీనివాసరావు మాట్లాడుతూ జనవరి 2వ తేదీ నుంచి వెల్లటూరు గ్రామంలో 4వ విడత రీ సర్వే కార్యక్రమం జరుగుతుందన్నారు. రైతులందరూ సర్వే బ ృందాలు పొలం వద్దకు వచ్చేటప్పటికి పొలం దగ్గర ఉండి మీయొక్క భూమి హద్దులను సర్వే బ ృందాలకు చూపించుకుని భూములు సర్వే చేయించుకోవాల్సిందిగా రైతులను కోరారు. సర్వే బృందాలు మీ గ్రామంలో ఏ రోజున ఏ సర్వే నెంబరు సర్వే చేయుచున్నారో సంబంధిత వివరాలు మీకు ఫోన్ ద్వారా లేదా నోటీస్ ద్వారా లేదా వాట్సఅప్ ద్వారా సమాచారం తెలియజేస్తారని శ్రీనివాసరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ అనగాని శాంతలక్ష్మి , సీనియర్ అసిస్టెంట్ ప్రసన్న ,వెల్లటూరు సర్పంచ్ బొజ్జ రవికుమార్ ,ఎంపీటీసీ సభ్యులు వాకా వెంకటనారాయణ,కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్య శ్రీనివాస్(చినబాబు)కాట్రగడ్డ నాగమల్లేశ్వరరావు,గ్రామ ప్రజలు,రైతులు,గ్రామ రెవెన్యూ అధికారి,గ్రామ సర్వేయర్,పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ పార్టీ శత వార్షికోత్సవం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రమైన భట్టిప్రోలు సిపిఐ కార్యాలయం వద్ద శనివారం పార్టీ పతాకాన్ని సిపిఐ వేమూరు నియోజకవర్గ కార్యదర్శి బండారు శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగాసిపిఐ నాయ కులు గొట్టుముక్కల బాలాజీ, బండారు శ్రీనివా సరావు లు మాట్లాడుతూ ప్రజా, కార్మిక, రైతాం గ, ఉద్యోగ, ఉపాధ్యాయల సమస్యల పరిష్కారం కోసం త్యాగాలతో కూడిన పోరాటాలను నిర్వహించిన చరిత్ర సిపిఐకి ఉందన్నారు. కమ్యూనిస్టుల పోరాటాలు లేనిదే ఏ చట్టం రూపకల్పన జరగలేద విషయాలను గుర్తు చేశారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పోరాటాల ద్వారా సాధించుకున్న చట్టాలను కాలరాస్తు కార్పొరేట్ కనుకూలంగా పాలన సాగిస్తుందని బాలాజీ, శ్రీనివాసరావులు విమర్శించారు. పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానం ప్రార్ధిలోకి తీసుకువెళ్లి చైతన్యవంతులు చేసి కార్యదీక్షతో ప్రజా సమస్యలపై పోరాటంలో నిర్వహించేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని బాలాజీ, శ్రీనివాసరావులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాసంఘాల నాయకులు కె.వీర మోహన్ రావు, సత్యనారాయణ, వి.శ్రీనివాసరావు, ఓబులశెట్టి రమేష్,విషు?మొలకల శ్రీనివాసరావు,న్యాయవాది దుర్గ, పి. రఘురాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## పల్లె పండుగ 2.0లో సిమెంట్ రోడ్డుకు శంకుస్థాప

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండలంలో ప్రభుత్వం ప్రతిషా'త్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా సంతరావూరు గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరు అయిన ఓసీ ప్రాంతంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోద వీరయ్య, యార్లగడ్డ లక్ష్మీ పాల్గొని అభివ ృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివ ృద్ధికి మౌలిక వసతుల కల్పన అత్యంత అవసరమని, పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాలు అభివృద్ధి బాటలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కె.ధనలక్ష్మి, పంచాయతీ రాజ్ ఇంజనీర్ డి.దాసు, ఉపాధి హామీ పథకం సహాయక అధికారి జె.లక్ష్మీ దేవి, పంచాయతీ కార్యదర్శి కె.క ృపారావు పాల్గొని పనుల వివరాలను గ్రామస్తులకు వివరించారు. సిమెంట్ రోడ్డు నిర్మాణంతో స్థానికులకు రాకపోకల ఇబ్బందులు తొలగిపోతాయని తెలిపారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.